
# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 2 | సంచిక : 193 | ఎడిటర్ : వి. శ్రీనివాసరావు | పేజీలు :8 | ఆదివారం 5 అక్టోబర్ 2025


### నాటి ఆర్జేడీ ఆటవిక పాలనవల్లే
## నేటికీ బీహారీల వలసలు

- గత రెండేళ్లలో బిహార్‌లో 50 లక్షల మందికి ఉపాధి
- ప్రధాని నరేంద్ర మోదీ
- ఆర్జేడీ హయాంలో విద్యావ్యవస్థ నిరాధరణకు గురైంది
- పిల్లలకు సరైన విద్యావశాలు దొరకలేదు
- అభివృద్ధి లేకపోవడంతో పేదరికంలో ఉన్న పేరెంట్స్ పిల్లలను బడులకు బదులుగా పనులకు పంపారు
- దేశంలోనే బిహార్‌లో అత్యధిక యువ జనాభా ఉంది
- బిహార్ యువత సామర్థ్యం పెరిగినప్పుడు సహజంగానే దేశ బలం కూడా పెరుగుతుంది

వివరాలు 2లో..

# ఆటో డ్రైవర్‌ల పండుగ

- పాలనను గాడిలో పెడుతున్నాం
- ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం అండగా ఉంటుంది: సీఎం చంద్రబాబు
- అవినీతి లేకుండా పథకాలు అమలు చేస్తున్నాం
- ఆటో డ్రైవర్ల ఖాతాల్లో రూ.15 వేలు చొప్పున జమ చేస్తున్నాం
- వైసీపీ హయాంలో ఆటో డ్రైవర్లు ఎంతో ఇబ్బంది పడ్డారు
- తాము అధికారంలోకి వచ్చేనాటికి వ్యవస్థలన్నీ అగమ్యగోచరం



**అమరావతి**

2024 ఎన్నికలు తన చరిత్రలో ఎప్పుడూ చూడలేదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. సూపర్ సిక్స్ ద్వారా దేశంలో ఎక్కడా ఇవ్వనన్ని సంక్షేమ పథకాలు ఇచ్చిన రాష్ట్రం ఏపీ అని ఉద్ఘాటించారు. విజయవాడ సింగ్‌నగర్‌లోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో 'ఆటో డ్రైవర్ సేవలో' పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు సీఎం చంద్రబాబు. సెల్‌ఫోన్లు చూసుకొండి డబ్బులు వచ్చాయా.. చూసుకున్నారా.. కన్ఫర్మేషన్ మెసేజ్‌లు అందుకున్నారా.. అని సీఎం ఆటో డ్రైవర్‌లని అడిగారు. అవును రూ.15 వేలు వచ్చాయని ఆటోడ్రైవర్‌లు సీఎంకు సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, మంత్రి నారా లోకేష్‌లు, కూటమి నేతలు, ఆటో డ్రైవర్లు భారీగా పాల్గొన్నారు. అనంతరం సీఎం చంద్రబాబు ప్రసంగించారు. అవినీతి లేకుండా పథకాలు అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. ఆటో డ్రైవర్ల ఖాతాల్లో రూ.15 వేలు చొప్పున జమ చేస్తున్నామని ప్రకటించారు. వైసీపీ హయాంలో ఆటో డ్రైవర్లు ఎంతో ఇబ్బంది పడ్డారని చెప్పుకొచ్చారు. తాము అధికారంలోకి వచ్చేనాటికి వ్యవస్థలన్నీ అగమ్యగోచరమని తెలిపారు సీఎం చంద్రబాబు. ఒక్కో వ్యవస్థను చక్కబెడుతూ - మిగతా3లో

### కూటమి ప్రభుత్వం
# ఆదుకుంది



- ఆటో డ్రైవర్లను గత ప్రభుత్వం గ్రీన్ టాక్స్‌తో నడ్డి విరిసింది..
- 'ఆటో డ్రైవర్ల సేవలో' కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్
- స్త్రీ శక్తి పథకంతో ఇబ్బందిపడుతున్న ఆటో డ్రైవర్ల కుటుంబాల్లో భరోసా నింపేందుకు ఆటో డ్రైవర్ల సేవలో పథకం

**అమరావతి**

'సమర్థమైన నాయకత్వం, ప్రణాళికాబద్ధమైన పాలన ఉంటే ఏ రాష్ట్రమైనా సుభిక్షంగా ఉంటుంది. అందుకు కూటమి ప్రభుత్వ పాలనే నిలువెత్తు నిదర్శనమ'ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం ప్రతి అడుగులో ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ, హామీలకు కార్యరూపం ఇస్తూ ప్రజలం దరికీ అండగా నిలుస్తున్నట్టు తెలిపారు. స్త్రీ శక్తి పథకంతో ఇబ్బంది పడుతున్న ఆటో డ్రైవర్ల కుటుంబాల్లో భరోసా నింపేందుకు ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని ప్రారంభించినట్టు చెప్పారు. గౌరవ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని - మిగతా3లో



### సంక్షేమ పథకాలపై
# చర్చకు సిద్ధం

- వైసీపీకి మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సవాల్
- దక్షిణ కొరియాలో ప్రముఖ కంపెనీలైన ఎల్జీ, కియా వంటి అనేక కంపెనీలను సందర్శించాం
- పోలవరాన్ని పట్టాలెక్కించి, 2028 ఆగష్టు నాటికి నీళ్లివ్వాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాం
- దేశంలో ఎక్కడా లేని విధంగా చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయి
- గత 5 ఏళ్లలో రాజధాని లేని రాష్ట్రంగా వైసీపీ చేస్తే.. నేడు అమరావతిని పరుగులు పెట్టిస్తున్నాం

### నక్సల్స్‌తో చర్చల్లేవ్..
# లొంగిపోండి



- కేంద్ర హోంమంత్రి అమిత్‌షా హెచ్చరిక
- మావోయిస్టులతో చర్చల ప్రసక్తే లేదు
- మావోయిస్టులను మార్చి 31, 2026 నాటికి నిర్మూలిస్తాం
- ఆయుధాలు వదిలేసి లొంగిపోయేందుకు ముందుకు వస్తే స్వాగతిస్తాం
- నక్సల్స్ ఆయుధాలు వీడి లొంగిపోవాలి
- కేంద్రం ప్రకటించిన పునరావాస పాలసీని అందిపుచ్చుకోవాలి



## దేశ పౌరుల రక్షణ కోసం భారత్ ఏ హద్దులనైనా మీరుతుంది

- దేశ పౌరుల భద్రతకు, దేశ సమగ్రతకు ముప్పు పొంచి ఉంటే ఎలాంటి నిర్ణయాత్మక చర్యలకు దిగుతామో ఇప్పటికే నిరూపించాం
- పాకిస్థాన్ భూభాగంలో భారత్ సర్జికల్ స్ట్రైక్స్ చేసినప్పుడు తాము మతం చూడలేదు
- కానీ పహల్గాంలో పౌరులను మతం అడిగి చంపారు
- భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

### రాష్ట్ర సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలలో
# ప్రజలందరూ భాగస్వాములు కావాలి

- ప్రణాళికాబద్దంగా అడుగులు వేస్తూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడుతున్న కూటమి ప్రభుత్వం.
- "ఆటో డ్రైవర్ సేవలో"తిరుపతి జిల్లా వ్యాప్తంగా 14,375 మంది ఆటో రిక్షా, మోటార్ క్యాబ్ మరియు మ్యాక్స్ క్యాబ్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన వాహన యజమానులకు రూ.21.56 కోట్లలబ్ధి.
- రాష్ట్రవ్యాప్తంగా 2,90,699 లక్షలమంది లబ్దిదారుల ఖాతాలో రూ.436 కోట్ల రూపాయలు జమ
- తిరుపతి నియోజకవర్గంలో 2307 మంది లబ్దిదారుల ఖాతాలో రూ. 3.46 కోట్ల జమ
- :రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు, స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్



**తిరుపతి**

రాష్ట్ర సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు, స్టాంప్స్ శాఖామాత్యులు మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి వర్యులు అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. శనివారం ఉదయం స్థానిక కచ్చపి ఆడిటోరియం నందు నిర్వహించిన 'ఆటో డ్రైవర్ల సేవలో' కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయం శక్తితో ఎదిగే శ్రమజీవికి ప్రభుత్వం చేయూతను అందించాలన్న ఉద్దేశంతో - మిగతా3లో

# నాటి ఆర్జేడీ ఆటవిక పాలనవల్లే నేటికీ బీహారీల వలసలు

**ఇంటర్నెట్ డెస్క్:** బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. ప్రధాన పార్టీలైన ఆర్జేడీ, జేడీయూ కాంగ్రెస్ బీజేపీ నేతలు హోరాహోరీగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇవాళ ప్రధాని నరేంద్రమోదీ బీహార్ రాజధాని పట్నాలో స్కిల్స్, ఎడ్యుకేషన్‌కు సంబంధించి రూ.62 వేల కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్జేడీపైన, కాంగ్రెస్ పార్టీపైన ప్రధాని విమర్శలు గుప్పించారు. ఆర్జేడీ ఆటవిక పాలన కారణంగా బీహారీ యువత వలసలు వెళ్లాల్సి వస్తోందని ప్రధాని విమర్శించారు. ఆర్జేడీ హయాంలో విద్యావ్యవస్థ నిరాధరణకు గురైందన్నారు. పిల్లలకు సరైన విద్యావశాలు దొరకలేదని ఆరోపించారు. అభివృద్ధి లేకపోవడంతో పేదరికంలో ఉన్న పేరెంట్స్ పిల్లలను బడులకు బదులుగా పనులకు పంపారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ బీహార్ కోసం చేసిందేమీ లేదని ప్రధాని విమర్శించారు. ఓ కాంగ్రెస్ నాయకుడు ఎన్నికలు ఎక్కడ ఉంటే అక్కడ వాలిపోయి అసత్యాలు ప్రచారం చేస్తుంటాడని రాహుల్‌గాంధీని ఉద్దేశించి అన్నారు. నితీశ్‌కుమార్ నేతృత్వంలోని ఎన్డీఏ సర్కారు బీహార్‌ను ఎంతో అభివృద్ధి చేసిందని ప్రశంసించారు. ఇప్పుడు ఆ కాంగ్రెస్ నాయకుడి అబద్ధపు ప్రచారాలను బీహారీలు నమ్మే పరిస్థితి లేదని చెప్పారు. గత రెండేళ్లలో బిహార్ ప్రభుత్వం 50 లక్షల మంది



యువతకు ఉపాధి కల్పించిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. యువత సామర్థ్యాన్ని మరింత పెంచడానికి ఎన్డీఏ ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో పని చేస్తోందన్నారు. ఆర్జేడీ, కాంగ్రెస్‌ల పాలనతో పోలిస్తే నితీశ్ ప్రభుత్వం బిహార్ విద్యా బడ్జెట్‌ను అనేక రెట్లు పెంచిందన్నారు. అందువల్లే నేడు బిహార్‌లోని మారుమూల గ్రామాల్లో కూడా పాఠశాలలు ఉన్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని 19 జిల్లాలకు కేంద్రీయ విద్యాలయాలను ఆమోదించిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 'స్టూడెంట్ క్రెడిట్ కార్డ్' ద్వారా పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించడానికి మద్దతిస్తోందన్నారు.

20 ఏళ్ల క్రితం బిహార్‌లో విద్యావ్యవస్థపై జరిగిన విధ్వంసం వల్ల యువత ఇతర రాష్ట్రాలకు తరలిపోవాల్సి వచ్చిందని ప్రధాని అన్నారు. అప్పటి ప్రభుత్వం చేసిన తప్పు వల్ల బిహార్‌కు వలసలు ప్రధాన సమస్యగా మారాయన్నారు. వాటిని అరికట్టాలంటే రాష్ట్రంలోనే ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని.. అందుకు అనుగుణంగా నీతీశ్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. తమ ప్రభుత్వం గత దశాబ్దంలో దేశంలో 5,000 ఐటీఐల ను ప్రారంభించిందని.. అవి పారిశ్రామిక విద్యకు ముఖ్యమైన కేంద్రంగా మాత్రమే కాకుండా 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యానికి వర్క్‌షాప్‌లుగా కూడా పనిచేస్తున్నాయన్నారు.

దేశంలోనే బిహార్‌లో అత్యధిక యువ జనాభా ఉందని.. బిహార్ యువత సామర్థ్యం పెరిగినప్పుడు సహజంగానే దేశ బలం కూడా పెరుగుతుందని ప్రధాని మోదీ అన్నారు. కాంగ్రెస్ పాలనలో ఎన్నో ఏళ్లు యువత ఉద్యోగాలు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారని.. దాంతో దేశంలో అభివృద్ధి కుంటుపడిందని మోదీ మండిపడ్డారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దేశం వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రస్తుతం భారత్ మూడో ఆర్థికశక్తిగా రూపుదిద్దుకునేందుకు సిద్ధమవుతోందన్నారు. బిహార్‌లో విద్యార్థుల కోసం పలు అభివృద్ధి పథకాలను ప్రారంభించారు. దిల్లీ విజ్ఞాన్ భవన్‌లో పీఎం-సేతు పథకాన్ని ప్రారంభించారు. ఇది విద్యార్థుల విద్యా, నైపుణ్యాభివృద్ధికి తోడ్పడుతుందన్నారు.

# 'మీరేం ఒంటరి కాదు..' విజయ్‌కు దన్నుగా ఢిల్లీ పెద్దలు!

కరూర్ తొక్కిసలాట ఘటనలో కుట్ర కోణం ఉందంటూ విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కగళం మొదటి నుంచి ఆరోపిస్తోంది. అయితే మద్రాస్ హైకోర్టు మాత్రం కనీస ఆహారం, మంచి నీళ్ల సదుపాయం కల్పించలేని స్థితిలో ర్యాలీని ఎందుకు నిర్వహించారని, ఘటన తర్వాత అక్కడి నుంచి ఎందుకు పారిపోయారని.. ప్రశ్నలు గుప్పిస్తూనే ఆ పార్టీపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ తరుణంలో.. తమిళ రాజకీయాల్లో విజయ్ టీవీకే పార్టీ మనుగడపై అనిశ్చితి నెలకొంది. ఘటనకు విజయ్, టీవీకే పూర్తి బాధ్యత అంటూ అధికార డీఎంకే విమర్శలతో తిట్టిపోస్తోంది. ఇటు సోషల్ మీడియాలోనూ విజయ్‌కు వ్యతిరేక క్యాంపెయిన్ నడుపుతూ.. ఈ వేడి చల్లారకుండా చూసుకుంటోంది. అయితే ఈ అనిశ్చితినే తమకు ప్లస్‌గా మల్చుకునేందుకు ఇటు జాతీయ పార్టీలు తమ ప్రయత్నాలు ముమ్మరం చేశాయి. తాజాగా బీజేపీకి చెందిన ఓ అగ్రనేత విజయ్‌తో ఫోన్‌లో మాట్లాడినట్లు సమాచారం ఒకవేళ అధికార డీఎంకే అన్యాయంగా గనుక లక్ష్యంగా చేసుకుంటే.. విజయ్ ఒంటరేం కాదని ఆ అగ్రనేత చెప్పినట్లు తెలుస్తోంది. డీఎంకే ఎలాంటి చర్యలకు ఉపక్రమించినా ఓర్పు పాటించాలని.. ?వ్యూహాత్మకంగా ఎదురు దాడి చేయమని ఆ ఢిల్లీ పెద్ద, విజయ్‌కు సూచించినట్లు సమాచారం. మరోవైపు.. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇదివరకే విజయ్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ఘటనకు సంబంధించి వివరాలను ఆయన ఆరా తీశారు. తద్వారా పరోక్షంగా విజయ్‌కు సానుభూతి ప్రకటించడంతో పాటు అండగా నిలబడతామని ఈ రెండు జాతీయ పార్టీలు




సంకేతాలు అందించాయనేది స్పష్టమవుతోంది కరూర్ ఘటనలో డీఎంకే పార్టీనే మెయిన్ టార్గెట్ చేసుకుని బీజేపీ విమర్శలతో విరుచుకుపడుతోంది. ఈ విషయంలో ప్రతిపక్ష అన్నాడీఎంకే కంటే దూకుడు ధోరణి ప్రదర్శించడం రాజకీయ పరిశీలకులను ఆశ్చర్యపరిచింది. ఇక ఘటన తర్వాత.. ఆగమేఘాల మీద, అదీ మునుపెన్నడూ లేని రీతిలో తమ ఎంపీలను బృందంగా తమిళనాడుకు పంపింది. ఈ బృందం కరూర్‌ను పరిశీలించి.. బాధితులతో, ప్రత్యక్ష సాక్షులతో మాట్లాడింది. టీవీకేతో పాటు డీఎంకే ప్రభుత్వం కూడా కరూర్ ఘటనకు బాధ్యత వహించాల్సిందేనని ఆ కమిటీ తేల్చి చెప్పింది. ఈ క్రమంలో ర్యాలీకి అనుమతి ఇవ్వడం, సరైన భద్రత కల్పించకపోవడం లాంటి అంశాలను ప్రధానంగా ప్రస్తావించింది. ఇటు కాంగ్రెస్.. డీఎంకేతో పొత్తులో కారణంగా తటస్థ వైఖరి అవలంభిస్తోంది. అందుకే ఘటనపై అధికార, టీవీకే పార్టీల్లో ఎవరినీ నిందించడం లేదు. కేవలం సానుభూతి ప్రకటన, నష్టపరిహారం అందజేత లాంటివి మాత్రమే చేసింది. దీంతో ద్రవిడ పార్టీల డామినేషన్‌ను తట్టుకుని ఓటు బ్యాంకు పెంచుకునే ప్రయత్నాలు చేస్తోందా? అనే అనుమానాలకు తావిస్తోంది. అయితే.. బీజేపీ, కాంగ్రెస్‌లు చేస్తున్న ఈ ప్రయత్నాలు విజయ్‌కు ఉన్న భారీ ఫ్యాన్ బేస్‌ను ఆకర్షించే ప్రయత్నంగానే కనిపిస్తోందని అక్కడి రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

**సమీకరణం.. మారేనా?**

వచ్చే ఏడాది జరగబోయే అసెంబ్లీ ఎన్నికలకు ఒంటరిగానే టీవీకే వెళ్తుందని.. సింహం సింహమేనని, సింగిల్‌గా పోటీకి వెళ్తుందని.. డీఎంకే తమ రాజకీయ ప్రత్యర్థి అని, బీజేపీ సైద్ధాంతిక విరోధి అని.. తాను ఏ కూటమిలో భాగం కాదని, అయితే అధికార ఏర్పాటులో కలిసి వచ్చే పార్టీలకు భాగం ఇస్తానని విజయ్ ఇదివరకు ప్రకటించారు. అయితే కరూర్ ఘటన నేపథ్యంలో.. ఆ నిర్ణయం మారే అవకాశం లేకపోలేదు!. ఇప్పటికే విజయ్ తొక్కిసలాట ఘటనలో తనకు మద్దతు తెలిపిన జాతీయ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్ సంగతేమోగానీ.. బీజేపీంఅన్నాడీఎంకే మాత్రం ఎలాగైనా విజయ్‌ను తమ వైపు తిప్పుకునే ప్రయత్నాలు ముమ్మరం చేయొచ్చని, డీఎంకే వ్యతిరేకతను దృష్టిలో ఉంచుకుని టీవీకే అధినేత కూడా అందుకు ఓకే చెప్పినా ఆశ్చర్యపోనక్కర్లేదని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అదే జరిగితే మాత్రం విజయ్‌ను నమ్ముకుని ఎన్డీయే కూటమి నుంచి బయటకు వచ్చిన చిన్న పార్టీలకు పెద్ద షాకే అని చెప్పొచ్చు.

# నవంబరు 23న.. భారత్‌కు నీరవ్‌మోదీ అప్పగింత?


**ఇంటర్నెట్ డెస్క్:** పంజాబ్ నేషనల్ బ్యాంక్‌ను రూ.వేల కోట్ల మేర మోసగించి యూకే పారిపోయిన వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీ అప్పగింత వ్యవహారం ఓ కొలిక్కి వచ్చినట్లు తెలుస్తోంది. అతడిని భారత్‌కు అప్పగించేందుకు మార్గం సుగమమైనట్లు సమాచారం. నవంబరు 23న నీరవ్‌ను భారత అధికారులకు అప్పగించే అవకాశాలున్నట్లు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. అప్పగింత ప్రక్రియకు సంబంధించి భారత ప్రభుత్వం బ్రిటిష్ అధికారులకు తాజాగా హామీపత్రం అందజేసింది. నీరవ్‌ను భారత్‌కు తీసుకొచ్చాక కేవలం మోసం, మనీలాండరింగ్ కేసుల్లో మాత్రమే విచారిస్తామని, ఇతర ఏజెన్సీల కస్టడీకి ఇవ్వబోమని అందులో పేర్కొన్నట్లు సమాచారం. సీబీఐ, ఈడీ, సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీస్, కస్టమ్స్, ఆదాయపు పన్ను విభాగం సంయుక్తంగా ఈ హామీ పత్రాన్ని అందజేసినట్లు సదరు కథనాలు వెల్లడించాయి. అంతేగాక, భారత్‌కు అప్పగించిన తర్వాత నీరవ్ మోదీని ముంబయిలోని ఆర్థర్ రోడ్ జైల్లో ఉంచనున్నట్లు అందులో పేర్కొన్నారట. అతడికి హై ప్రొఫైల్ ఖైదీలకు అందించే సౌకర్యాలు కల్పిస్తామని వెల్లడించినట్లు సమాచారం. తన అప్పగింత ప్రక్రియను సవాల్ చేస్తూ ఇటీవల నీరవ్ మోదీ మరోసారి కోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. తనను భారత్‌కు అప్పగిస్తే దేశంలోని బహుళ విచారణ సంస్థలు దర్యాప్తు పేరుతో చిత్రహింసలకు గురిచేస్తాయని అతడు తన పిటిషన్‌లో పేర్కొన్నాడు. ఈ కేసు మొత్తాన్ని తిరిగి ప్రారంభించాలని అభ్యర్థించాడు. ఈ పిటిషన్‌ను లండన్ కోర్టు అంగీకరించింది. ఈ క్రమంలోనే భారత దర్యాప్తు సంస్థలు హామీ పత్రాన్ని సమర్పించాయి. దీన్ని పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం.. నవంబరు 23న తదుపరి విచారణ సమయంలో అతడిని భారత్‌కు అప్పగించే అవకాశాలున్నట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. తప్పుడు ఎల్‌వోయూలతో పీఎన్‌బీని నీరవ్ మోదీ మోసగించిన వైనం 2018 జనవరిలో వెలుగుచూసింది. దీంతో ఈ కుంభకోణంపై ఈడీ, సీబీఐ దర్యాప్తు ప్రారంభించాయి. అయితే, అప్పటికే అతడు దేశం విడిచి పారిపోయాడు. ఈడీ అతడిని పరారైన ఆర్థిక నేరగాడిగా



ప్రకటించింది. నీరవ్ తమ దేశంలోనే నివసిస్తున్నాడని 2018 డిసెంబరులో బ్రిటన్ ప్రభుత్వం భారత్‌కు తెలియజేసింది. అతడిని అప్పగించాలని భారత్ విజ్ఞప్తి చేసింది. 2019 మార్చిలో నీరవ్‌ను అక్కడి పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు తరలించారు. అతడిని భారత్‌కు అప్పగించడానికి 2021లో అప్పటి బ్రిటన్ హోం మంత్రి ప్రీతి పటేల్ ఉత్తర్వులు జారీ చేశారు. వీటిని సవాల్ చేస్తూ అతడు లండన్ హైకోర్టులో అప్పీల్ చేసుకున్నప్పటికీ కోర్టు తిరస్కరించింది. బెయిల్ కోసం దరఖాస్తు చేసినా అన్నిసార్లు భంగపాటుకు గురయ్యాడు.

## నక్సల్స్‌తో చర్చల్లేవ్.. లొంగిపోండి..

**బస్తర్:** నక్సల్స్‌తో కేంద్రం చర్చలు జరిపే ప్రసక్తే లేదని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా మరోసారి స్పష్టం చేశారు. లొంగిపోవాలని విజ్ఞప్తి చేశారు. ఛత్తీస్‌గఢ్ లోని జగదల్పూర్‌లో శనివారం నాడు జరిగిన ర్యాలీలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. నక్సల్స్ ఆయుధాలు వీడి లొంగిపోవాలని, కేంద్రం ప్రకటించిన పునరావాస పాలసీని అందిపుచ్చుకోవాలని సూచించారు.



మావోయిస్టులను మార్చి 31, 2026 నాటికి నిర్మూలిస్తామని.. వారితో చర్చల ప్రసక్తే లేదంటూ బీజేపీ అగ్రనేత, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా తేల్చి చెప్పారు. మావోయిస్టులతో ఇక చర్చల ప్రసక్తే లేదన్న అమిత్ షా.. లొంగిపోవాల్సిందేనన్నారు. ఆయుధాలు వదిలేసి లొంగిపోయేందుకు ముందుకు వస్తే స్వాగతిస్తామని.. లొంగిపోయిన వారందరికీ పునరావాసం కల్పిస్తామంటూ అమిత్ షా పేర్కొన్నారు. శనివారం ఆయన 'బస్తర్ దసరా లోకోత్సవ్' కార్యక్రమంలో మాట్లాడుతూ.. మావోయిస్టులతో చర్చలు జరిపే అవసరం లేదని స్పష్టం చేశారు.

మావోయిజాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు కేంద్రం, ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం కట్టుబడి ఉన్నాయి. బస్తర్ అభివృద్ధికి ప్రధాన అడ్డంకి నక్సలిజమే. బస్తర్ శాంతికి భంగం కలిగిస్తే భద్రతా బలగాలు తగిన రీతిలో సమాధానం చెబుతాయంటూ అమిత్ షా హెచ్చరించారు. ప్రధాని మోదీ ప్రభుత్వం గత 10 సంవత్సరాల్లో ఛత్తీస్‌గఢ్ అభివృద్ధికి రూ. 4 లక్షల కోట్లకు పైగా నిధులు ఇచ్చింది. మావోయిజం వల్ల తప్పుదారి పట్టినవారు హింసను వదిలి జనజీవన స్రవంతిలో కలవాలంటూ అమిత్ షా పిలుపునిచ్చారు.

బస్తర్ ప్రాంతంలో శాంతికి విఘాతం కలిగించే ఎలాంటి చర్యలకైనా మావోయిస్టులు పాల్పడితే భద్రతా బలగాలు గట్టి జవాబిస్తాయని ఆయన హెచ్చరించారు. 'కొందరు వ్యక్తులు వాళ్లతో (నక్సల్స్) చర్చలు జరపాలంటూ మాట్లాడుతున్నారు. మళ్లీ చాలా స్పష్టంగా చెబుతున్నా. ఇటు ఛత్తీస్‌గఢ్‌లోనూ, అటు కేంద్రంలోనూ అధికారంలో ఉన్న మా రెండు ప్రభుత్వాలు బస్తర్‌తోపాటు నక్సల్ ప్రభావిత ప్రాంతం మొత్తాన్ని అభివృద్ధి చేసేందుకు కట్టుబడి ఉన్నాం' అని అమిత్‌షా అన్నారు. తాము ఎంతో ఆకర్షణీయమైన లొంగుబాటు పాలసీని తెచ్చామని, నక్సల్స్ ఆయుధాలు వీడి లొంగిపోవాలని కోరారు. అలా కాకుండా బస్తర్ ప్రాంతంలో శాంతికి భగం కలిగిస్తే సాయుధ బలగాలు, సీఆర్‌పీఎఫ్, రాష్ట్ర పోలీసులు తీవ్రంగా ప్రతిఘటిస్తాయని హెచ్చరించారు. బస్తర్ ప్రాంత అభివృద్ధికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని అమిత్‌షా ప్రశంసించారు. గత పదేళ్లలో ఛత్తీస్‌గఢ్ అభివృద్ధికి రూ.4 లక్షల కోట్లకు పైగా కేంద్రం కేటాయించిందని, రాష్ట్రంలోని గిరిజనుల కోసం పలు పథకాలను బీజేపీ ప్రారంభించిందని చెప్పారు.

**స్వదేశీకి పట్టం కడితే..**

దేశంలోని 140 కోట్ల మంది ప్రజలు 'స్వదేశీ'కి కట్టుబడితే ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఇండియా నిలుస్తుందని, దీనిని ఎవరూ అడ్డుకోలేరని అమిత్‌షా ధీమా వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ ఇటీవల జీఎస్‌టీ రేట్లు తగ్గించడం ద్వారా ఎంతో ఉపశమనం కలిగించారని, స్వదేశీ సంస్కృతికి మనమంతా కట్టుబడితే దేశ ఆర్థిక వ్యవస్థ అత్యున్నత శిఖరాలకు చేరుకుంటుందని తెలిపారు.

## దేశ పౌరుల రక్షణ కోసం భారత్ ఏ హద్దులనైనా మీరుతుంది



పాకిస్థాన్‌ను ఉద్దేశించి భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మరోసారి ఘాటు వ్యాఖ్యలు చేశారు. దేశ పౌరుల రక్షణ కోసం భారత్ ఏ హద్దులనైనా మీరుతుందని ఆయన గట్టిగా చెప్పారు. దేశ పౌరుల భద్రతకు, దేశ సమగ్రతకు ముప్పు పొంచి ఉంటే ఎలాంటి నిర్ణయాత్మక చర్యలకు దిగుతామో ఇప్పటికే నిరూపించామని అన్నారు. 2016 సర్జికల్ స్ట్రైక్, 2019 బాలాకోట్ ఎయిర్‌స్ట్రైక్, ఇటీవల చేపట్టిన ఆపరేషన్ సింధూర్ అందుకు నిదర్శనమని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. దేశ రాజధాని ఢిల్లీలో జైన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ నిర్వహించిన JITO connect కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పాకిస్థాన్ భూభాగంలో భారత్ సర్జికల్ స్ట్రైక్స్ చేసినప్పుడు తాము మతం చూడలేదని, కానీ పహల్గాంలో పౌరులను మతం అడిగి చంపారని రాజ్‌నాథ్ మండిపడ్డారు. తమ ప్రభుత్వం పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలను మాత్రమే లక్ష్యంగా చేసుకుందని, సైన్యం జోలికిగానీ, సాధారణ పౌరుల జోలికిగానీ వెళ్లలేదని రాజ్‌నాథ్ చెప్పారు. మేం ఆ పని చేయాలనుకుంటే ఎప్పుడో చేసేవాళ్లమని, కానీ తాము అలా చేయలేదని అన్నారు.

## అరేబియా సముద్రంలో పోర్టు నిర్మాణం కోసం పాక్ ప్రయత్నాలు!

**ఇంటర్నెట్‌డెస్క్:** అమెరికా- పాకిస్థాన్‌ల మధ్య సంబంధాలు ఇటీవల బలపడిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. అరేబియా సముద్రంలో పోర్టు నిర్మాణంపై పాక్ అమెరికా అధికారులను సంప్రదించినట్లు



తెలుస్తోంది. ఆ దేశ ప్రధాని షెహబాజ్ షరీఫ్, ఆర్మీ చీఫ్ ఆసీం మునీర్ ఇటీవల అగ్రరాజ్యం లో పర్యటించి సంగతి తెలిసిందే. ఆ సమయంలోనే ఈ ప్రతిపాదనలు చేసినట్లు మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. ఫైనాన్షియల్ టైమ్స్ కథనం ప్రకారం.. అరేబియా సముద్రంలో ఓడ రేవు నిర్మించే అంశం గురించి మునీర్ యూఎస్ అధికారుల ముందు ఉంచారు. దీంతో తమ దేశంలోని పాస్నీలో లభించే కీలక ఖనిజాల రవాణాకు దీన్ని ఉపయోగించవచ్చనేది పాక్ ఆలోచన. అఫ్గానిస్తాన్- ఇరాన్ సరిహద్దులో ఉన్న బలూచిస్థాన్ ప్రావిన్స్‌లో ఈ పాస్నీ ఒక ఓడరేవు పట్టణం. మునీర్ వైట్‌హౌస్ పర్యటనకు ముందే ఆయన అడ్వైజర్లు యూఎస్ అధికారులతో ఈ విషయంపై చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. అయితే, అమెరికా సైనిక స్థావరాల కోసం మాత్రం ఈ ఓడరేవును ఉపయోగించుకోవడాన్ని పాక్ వ్యతిరేకించినట్లు తెలుస్తోంది. దీనికి బదులుగా పశ్చిమ పాకిస్థాన్‌లోని ఖనిజాలు లభించే ప్రావిన్స్‌లకు టెర్మినల్‌ను అనుసంధానించే రైలు కారిడార్ అభివృద్ధికి నిధులు కోరినట్లు సమాచారం. ఈ టెర్మినల్ ప్రాజెక్టు గురించి అటు అమెరికా అధికారులు కానీ.. ఇటు పాక్ అధికారులు కానీ ఎవరు స్పందించలేదు.

# రాష్ట్ర సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి


-మొదటిపేజీ తరువాయి

'ఆటో డ్రైవర్ల సేవలో' పథకాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవాడలో రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించారన్నారు. తిరుపతి జిల్లాలో గల 7 అసెంబ్లీ నియోజకవర్గాల కేంద్రాలలో ఆయా శాసన సభ్యుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ప్రారంభిస్తున్నారన్నారు. జిల్లా ఇంచార్జి మంత్రిగా ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు తెలియజేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి సూచించారన్నారు. ఈ పథకం ద్వారా జిల్లాలో అర్హులైన 14,375 మంది ఆటో రిక్షా, మోటార్ క్యాబ్ మరియు మ్యాక్స్ క్యాబ్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన వాహన యజమానులకు ఒక్కొక్కరికి రూ.15000/- చొప్పున 21,56,25,000/- రూపాయల ఆర్థిక సహాయాన్ని నేడు వారి ఖాతాలలో జమ చేశామన్నారు. ఆటో డ్రైవర్ సేవలో పథకంతో చంద్రబాబు ప్రభుత్వం కార్మికుల పక్షపాతి అని మరోసారి రుజువైందన్నారు. ఈ పథకం ద్వారా తమ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 2,90,669 మంది డ్రైవర్లకు 436 కోట్ల రూపాయలు అందించామన్నారు. గత వైసిపి ప్రభుత్వం వాహన మిత్ర పేరుతో రూ. పదివేలు మాత్రమే ఇవ్వగా తమ ప్రభుత్వం 15000 రూపాయల ఆర్థిక సాయం అందిస్తోందన్నారు. జగన్ ప్రభుత్వం 260 కోట్ల రూపాయలు ఈ పథకం కోసం ఖర్చు చేస్తే తమ ప్రభుత్వం 436 కోట్ల రూపాయలు ఇస్తోందని తెలిపారు. జగన్ ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఒక చేత్తో రూ పదివేలు ఇస్తూనే ఫైన్ ల ద్వారా 20,000 రూపాయలు దోపిడీ చేసిందన్నారు. అంతే కాకుండా పెట్రోల్, డీజిల్ ధరలు అమాంతంగా పెంచి జగన్ ప్రభుత్వం ఒక్కో ఆటో డ్రైవర్ పై ఏడాదికి 36 వేల రూపాయల భారం మోపిందన్నారు. జగన్ ప్రభుత్వంలో ట్రాఫిక్ పోలీసులు ఆటో డ్రైవర్ల పై విపరీతంగా చలాన్లు రాసి వేధించడమే కాకుండా రోడ్డు టాక్స్ లు భారీగా పెంచి ఆటో డ్రైవర్ల రక్తాన్ని జగన్ రెడ్డి ప్రభుత్వం జలగలా పీల్చేశారన్నారు. కానీ తమ కూటమి ప్రభుత్వంలో ఆటో డ్రైవర్లకు ఎలాంటి వేధింపులు లేవని, రోడ్ టాక్స్ లు, గ్రీన్ టాక్స్ లు లేవని, కార్మికుల, కర్షకుల పక్షపాత ప్రభుత్వంగా నేడు రాష్ట్రంలో సుపరిపాలన సాగిస్తోందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 16 నెలల్లోనే 16 పథకాలను అమలు చేస్తున్నామన్నారు. నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి గా ప్రమాణస్వీకారం చేసిన వెంటనే పెన్షన్ల పెంపు, డీఎస్సీప్రకటన, అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణ తదితర పథకాలపై తొలి సంతకం చేశారన్నారు. సుపరిపాలనలో తొలిఅడుగులో భాగంగా ప్రతిగడపకు వెళ్లి ప్రభుత్వ కార్యక్రమాల అమలు గురించి తెలిపి, వారి నుండి సలహాలు, సూచనలు స్వీకరించామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఆటోడ్రైవర్ సేవలో పథకం వర్తింపచేస్తామన్నారు. 2014 సంవత్సరంలో నాటి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం లైఫ్ టాక్స్ ఎత్తివేసి ఆటోడ్రైవర్ లకు మేలు చేసిందన్నారు. ఆగస్టు15 న ప్రారంభించిన స్త్రీ శక్తి పథకం ద్వారా ఏడు కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణించారని తద్వారా 300 కోట్ల రూపాయల లబ్ది వారికి కల్పించామన్నారు. 2019 లో వచ్చిన జగన్ ప్రభుత్వం టిడిపి ప్రభుత్వం అమలు చేసిన పథకాలన్నింటినీ ఆపివేయడమే కాకుండా పెట్టుబడి దారులను రాష్ట్రంనుండి తరిమికొట్టారని విమర్శించారు. అనంతరం వచ్చిన కూటమి ప్రభుత్వం పెట్టుబడిదారులను రాష్ట్రానికి ఆహ్వానించి అనేక పెట్టుబడులు వచ్చేలా ప్రణాళికాబద్ధంగా పనిచేస్తోందని తెలిపారు. అద్భుతమైన రాజధానిగా అమరావతి నిర్మాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు. ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను గమనించి ప్రజలందరు రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని మంత్రి పిలుపునిచ్చారు. మ్యానిఫెస్టోలో హామీ ఇవ్వకపోయినప్పటికీ ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.15,000/- చొప్పున అందిస్తున్నామన్నారు. తల్లికి వందనం కార్యక్రమం ద్వారా నిరుపేద కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువు తుంటే వారందరికీ ఈ పథకాన్ని వర్తింపచేస్తున్నామన్నారు. పేదవారికి అండగా ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నిరంతరం పనిచేస్తున్నారన్నారు. తిరుపతిలో 11 కొత్త హోటళ్ళు ప్రారంభం కానుందని తద్వారా ఆటో రిక్షా, మోటార్ క్యాబ్ మరియు మ్యాక్స్ క్యాబ్ డ్రైవర్లకు మరింత లబ్ది కలగనుందన్నారు. ఈ సందర్భంగా అటో డ్రైవర్ సేవలో పథకం క్రింద తిరుపతి జిల్లా వ్యాప్తంగా 14,375 మంది ఆటో రిక్షా, మోటార్ క్యాబ్ మరియు మ్యాక్స్ క్యాబ్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన వాహన యజమానులకు రూ.21.56 కోట్ల మెగా చెక్కును మంత్రి లబ్దిదారులకు అందించారు.

ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ సేవలో కార్యక్రమానికి అద్యక్షత వహించిన స్థానిక ఎంఎల్ఏ ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ గౌ. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్, యువనాయకులు నారా లోకేష్ లు రాష్ట్రాభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నారన్నారు. అన్ని రంగాలలో రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో వారు నడుపుతున్నారని, ఇందుకు కేంద్ర ప్రభుత్వం కూడా సహకారం అందిస్తోందన్నారు. ఈ ఏడాది ఆగస్టు 15వ తేదీన స్త్రీ శక్తి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణాన్ని మహిళలకు కల్పించామన్నారు. తద్వారా ఆటో డ్రైవర్లకు ఎదురౌతున్న ఇబ్బందులను కూటమి ప్రభుత్వం గమనించి ఎన్నికల్లో హామీ ఇవ్వనప్పటికీ ఇతోదికంగా ఆర్థిక సహాయం అందించాలని నిర్ణయించి ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఈ పథకం ద్వారా తిరుపతి జిల్లాలో 2307 మంది లబ్దిదారుల ఖాతాలో 3,46,05,000 రూపాయలు జమ చేశామన్నారు. ఇంకా ఎవరైనా అర్హులై ఈ పథకం అందనివారికి కూడా లబ్ది కలిగించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అమరావతిని అన్ని హంగులతో రాష్ట్ర ముఖ్యమంత్రి పూర్తి చేస్తున్నారని, అలాగే 2027 నాటికి పోలవరాన్ని కూడా పూర్తి చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి తెలిపారన్నారు. ఆటో డ్రైవర్లకు ఏదైనా ఇబ్బందులు ఎదురైతే వాటిని తీర్చడానికి తమ వంతు సహకారం అందిస్తామన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం "ఆటో డ్రైవర్ సేవలో" కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం నేడు ఘనంగా ప్రారంభించిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 2,90,000 ఆటో డ్రైవర్ల కుటుంబాలకు, ప్రతి ఏడాది రూ.?15,000/- చొప్పున ఆర్థిక సహాయం అందించబడుతుందన్నారు. అందులో భాగంగా తిరుపతి జిల్లాలో 14,375 మంది లబ్ధిదారులకు గాను ?21.56 కోట్ల రూపాయలు నేడు నేరుగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రం ఆర్థిక లోటులో ఉన్నప్పటికీ, సంక్షేమం విషయంలో ఎవరికీ ఇబ్బంది కలగకూడదన్న సంకల్పంతో ఈ పథకం అమలులోకి తెచ్చారన్నారు. ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం "సూపర్ సిక్స్" పథకాల కింద డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి ఉద్యోగ నియామక పత్రాలు అందించిందన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కింద ఇతర రాష్ట్రాలతో పోలిస్తే అత్యధికంగా ?4,000 నుండి ?15,000 వరకు పెన్షన్ అందిస్తోందన్నారు. దీపం పథకం కింద 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు ప్రభుత్వం అందిస్తోందని, స్త్రీ శక్తి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిందన్నారు. రైతుల కోసం "అన్నదాత సుఖీభవ" పథకం కింద కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ?రూ.6,000/-కు రాష్ట్రం అదనంగా ?రూ.14,000/- జోడించి ఏ రాష్ట్రంలో లేని విధంగా సంవత్సరానికి రూ.?20,000/- అందిస్తోందన్నారు. "తల్లికి వందనం"పథకం కింద ప్రతి విద్యార్థికి ?రూ.13,000/- చొప్పున తల్లుల ఖాతాలలో జమ చేస్తున్నారన్నారు.

# మారనున్న ఆ 26 రోడ్లు

**విశాఖపట్టణం :** విశాఖపట్నంలో రోడ్ల సదుపాయాలను మెరుగుపరిచే దిశగా వీఎంఆర్డీఏ కీలక నిర్ణయం తీసుకుంది. రూ.174 కోట్లతో ఏడు రహదారులను నిర్మించనుంది. ఈ రహదారుల నిర్మాణానికి ప్రభుత్వం ఆమోదం తెలపగా.. వీఎంఆర్డీఏ టెండర్లను కూడా ఖరారు చేసింది. తాజాగా పనులు ప్రారంభించేందుకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శంకుస్థాపన చేశారు. ఈ రహదారులను భోగాపురం విమానాశ్రయానికి అనుసంధానించే జాతీయ రహదారి మీద ఒత్తిడిని తగ్గించేందుకు నిర్మించనున్నారు. విశాఖపట్నంలో రహదారి మౌలిక సదుపాయాలకు సంబంధించి కీలకమైన అడుగు పడింది. రూ.174 కోట్లతో ఏడు మాస్టర్ ప్లాన్ రోడ్ల నిర్మాణానికి సంబంధించి విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ టెండర్లను ఖరారు చేయటంతో పాటుగా నిర్మాణ పనులను ప్రారంభించింది. 27 కిలోమీటర్ల మేరకు ఈ రహదారుల నిర్మాణం చేపట్టను న్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని అనుసం ధానించే జాతీయ రహదారిపై ప్రయాణీకుల రద్దీని సులభ తరం చేసేందుకు ఈ రోడ్లను నిర్మించనున్నారు. భోగాపురం చుట్టుపక్కల ప్రాంతాలైన భీమిలి, ఆనందపురం, గంభీరం, అడవివరం-సోంత్యం వంటి ప్రాంతాలలో ఈ రోడ్లు నిర్మిస్తున్నారు. వీఎంఆర్డీఏ , జీవీఎంసీ, రోడ్లు, భవనాల విభాగం సంయుక్తంగా ప్రతిపాదించిన 15 రోడ్లలో.. ఈ మేరకు ఏడు రోడ్లకు ప్రభుత్వం నుండి ఆమోదం లభించింది. వీటి పనులకు వీఎంఆర్డీఏ టెండర్లను ఖరారు చేసింది. 2024లో విశాఖపట్నంలో జరిగిన సమీక్షా సమావేశంలో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.. కనెక్టింగ్ మాస్టర్ ప్లాన్ రోడ్ల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. విశాఖపట్నం మెట్రోపాలిటన్ ప్రాంత అభివృద్ధికి అనుగుణంగా కనెక్టివిటీని మెరుగుపరచాలని సూచించారు. ఈ నేపథ్యంలోనే కొన్ని నెలల క్రితం, ఏడు మాస్టర్ ప్లాన్ రోడ్ల అభివృద్ధికి వీఎంఆర్డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించగా.. ప్రభుత్వం ఆమోదించింది. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు నాయుడు దార్శనికతకు అనుగుణంగా



వీఎంఆర్డీఏ విశాఖపట్నంను అభివృద్ధి చేస్తుందని ఎటీఖీఅం చైర్మన్ ఎం. ప్రణవ్ గోపాల్ ఇటీవల వెల్లడించారు. ఇందులో భాగంగా విశాఖపట్నంలో అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడంతో పాటు కీలకమైన రోడ్లను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. మరోవైపు ఈ ఏడు రోడ్లు త్వరలో అందుబాటులోకి రాబోయే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి అనుసంధానించే జాతీయ రహదారి మీద ప్రయాణ ఒత్తిడిని తగ్గించే ముఖ్యమైన మార్గాలు. అలాగే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం త్వరగా చేరుకోవడానికి ప్రయాణికులకు ఉపయోగపడతాయని అధికారులు చెప్తున్నారు. మరోవైపు ఈ ఏడు రోడ్లను ఒకే ప్యాకేజీ కింద పూర్తిచేయాలని వీఎంఆర్డీఏను ప్రభుత్వం ఆదేశించింది. వీటి వ్యయం రూ. 100 కోట్లు దాటిన నేపథ్యంలోఇంజనీరింగ్ ప్రొక్యూర్‌మెంట్ అండ్ కన్స్ట్రక్షన్' కాంట్రాక్ట్ మోడల్ కింద ఏడు రోడ్లకు టెండర్లను ఒకే టెండర్‌గా పిలిచారు. తాజాగా భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు , వీఎంఆర్డీఏ అధికారులు సింహాచలం సమీపంలోని అడవివరం ప్రాంతంలో ఈ పనులకు శంకుస్థాపన చేశారు. అడవివరం - గండిగుండం.. చిప్పాడ - పోలిపిల్లి.. నేరెళ్లవలస - తాళ్లవలస.. బోయపాలెం - మంగమారిపేట.. పరదేశిపాలెం - గంభీరం.. శివశక్తి నగర్ - ఉడా హరిత ప్రాజెక్టు.. గంభీరం - హైవే.. వరకు 26 కిలో మీటర్ల మేరకు ఈ రహదారులను నిర్మించనున్నారు. ఇక రహదారుల నిర్మాణంలో భాగంగా ఇళ్లు, స్థలాలు కోల్పోయేవారికి టీడీఆర్ లు ఇస్తామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు వెల్లడించారు. నిర్ణీత గడువులోగా ఈ రోడ్లు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.

## చీరతో పట్టేసే చేప పిల్లలకు భలే డిమాండ్!

**కాకినాడ :** గోదావరి జిల్లాలో పులసకు ఉన్న క్రేజ్ ఎంటో అందరికీ తెలిసిన విషయమే.. కానీ ఇంచుమించు ఈ సీజన్‌లో అంతే క్రేజ్ ఉన్న గోదావరి వంటకం చీరమేను..చీరతో వేటాడే ఈ చేపపిల్లల టేస్ట్ గురించి మాంస ప్రియులు చాలా గొప్పగా చెబుతారు.. గోదావరిలో లభ్యమయ్యే ఈ చీరమేను రేటు కూడా అంతే స్థాయిలో కూడా ఉంటుంది.. ఎందుకంటే ఇది అరుదుగా దొరికే సీజనల్ చీరమేను కావడం దీనికి ప్రధాన కారణం కూడా.. పూర్వ కాలంలో శేరు, తవ్వ, సోల కింద కొలిచి అమ్మే ఈ చీరమేను ఇప్పుడు కిలోల లెక్కన అమ్మకాలు సాగిస్తున్నారు.. ఒక కిలో చీరమేను రూ.3000 నుంచి రూ.4000 వరకు విక్రయాలు జరుగుతుండగా పావుకిలో చొప్పున కూడా అమ్మకాలు చేస్తుంటారు స్థానికంగా ఉన్న మత్స్యకారులు.. తాజాగా చీరమేను సీజన్ కావడంతో పుదుచ్చేరీ యానం మార్కెట్‌లో చీరమేను ను కొనేందుకు ఎగబడుతున్నారు నాన్ విజిటేరియన్స్...గోదావరిలో సెప్టెంబరు, అక్టోబర్, నవంబర్ మాసాల్లో చీరమేను అరుదుగా దొరుకుతుంది కాబట్టే దీనికి ఇంత ధర పలుకుతుందంటుంటారు చీరమేను గురించి తెలిసిన వారు.. గోదావరి ప్రవాహం ఓ వైపు, గోదావరిపై వీచే శీతల చల్లగాలులు మరోవైపు ఈ ప్రభావానికి దొందు జాతికి చెందిన చేపపిల్లలు సమూహంగా నీటి ఉపరితలంపై నురగలా తేలుతూ కదులుతుంటాయి.. నీటి అలల తాకిడికి నురగ కూడా తోడవ్వడంతో ఈసమూహాన్ని గుర్తించడం మత్స్యకారులకు చాలా తేలిక అవుతుంది. ఈ సమూహం కదలికను ముగ్గురు కలిసి చీరతో అడ్డుకుని పట్టుకుంటారు.. ఇది గట్టుపైకి తీసుకువచ్చి నీళ్లల్లో కడిగి బకెట్లలో ఉంచుతారు.. వలకు చిక్కని చిన్న చేపపిల్లలు కావడం, సమూహంగా కదలడంతో వలకు చిక్కవు గనుక ఈ చేపపిల్లలను చీరతో మాత్రమే పట్టుకునేందుకు వీలవుతుంది.. అందుకే వీటికి చీరమేను అనే పేరు వచ్చిందంటారు.. అయితే ఇప్పుడు సీడ్ నెట్ అందుబాటులో ఉండడంతో వీటితోనే చీరమేనును పట్టుకుంటున్నారు. గోదావరిలో అరుదుగా దొరికే ఈ సీజనల్ చీరమేను కోసం మాంస ప్రియులు ఎందుకు అంతగా ఎగబడతారు అంటే వీటితో చేసిన వంటకాలు అంత రుచిగా ఉంటాయని చెబుతుంటారు..

## ఆటో డ్రైవర్‌ల పండుగ..



-మొదటిపేజీ తరువాయి

పాలనను గాడిలో పెడుతున్నామని ఉద్ఘాటించారు. తాము అధికారంలోకి వచ్చాకే రోడ్లు బాగుచేశామని వివరించారు. స్త్రీశక్తికి ముందే ఆటో డ్రైవర్ల గురించి ఆలోచించామని తెలిపారు. ఆటో డ్రైవర్లకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని మాటిచ్చారు. పేదల ఆరోగ్యం కాపాడే బాధ్యత తీసుకుంటామని వెల్లడించారు. యునివర్సిల్ హెల్త్ ఇన్సూరెన్స్‌తో అందరినీ ఆదుకుంటామని తెలిపారు. రూ.25 లక్షల వరకు హెల్త్ పాలసీ వర్తించేలా చర్యలు చేపట్టామని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వమని ఉద్ఘాటించారు. దేశంలోనే తొలిసారిగా వాట్సాప్ గవర్నెన్స్ తీసుకొచ్చామని నొక్కిచెప్పారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 750 సేవలు నేరుగా అందిస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

**ఆటో డ్రైవర్‌ల పండుగ..**

'ఓజీ సినిమా చూశారు.. దసరా పండుగ చేసుకున్నారు. విజయవాడ ఫెస్టివల్ చాలా బాగా జరిగింది. ఈరోజు ఆటో డ్రైవర్‌ల పండుగలో ఉన్నాం. ఆయుధ పూజ తరహాలో వాహన పూజ చేశారు. ఆటో డ్రైవర్‌లు పేమెంట్లు అన్ని సెల్‌ఫోన్ ద్వారానే చేస్తున్నారు. ఆఫీసుల చుట్టూ తిరిగే పనిలేదు.. చెప్పిన రోజు చెప్పినట్లుగా పనిచేసే ప్రభుత్వం ఎన్డీఏ ప్రభుత్వం. ఆటోడ్రైవర్లకు ఎన్నో కష్టాలు ఉన్నాయి... రోడ్లు అన్ని అధ్వానంగా ఉన్నాయి. నేను, పవన్ కల్యాణ్ , బీజేపీ కలిసి ఎన్డీఏ కూటమిని గెలిపించాలని పిలుపు ఇచ్చాం. 94శాతం స్ట్రైక్ రేటు వచ్చింది. రానున్న రోజుల్లో ఈ స్ట్రైక్ రేటు పెరగాలి. 16 నెలల క్రితం అంతా అగమ్య గోచరం. రాత్రి, పగలు ఆలోచించాం. ఏపీని కాపాడటానికి ఉద్యమ స్ఫూర్తితో ముందుకు వచ్చాం. చరిత్రలో ఎప్పుడైనా ఇన్ని సంక్షేమ కార్యక్రమాలు చూశారా. 175 నియోజకవర్గాలల్లో ఆటో డ్రైవర్‌ల పండుగ జరుగుతోంది' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## కూటమి ప్రభుత్వం ఆదుకుంది

-మొదటిపేజీ తరువాయి

కూటమి ప్రభుత్వం ప్రజల సమస్యలు వింటూ ఎల్లప్పుడూ వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రతి వర్గానికి అండగా ఉంటుంది. గత ప్రభుత్వ హయాంలో వివిధ సందర్భాల్లో ఆటో డ్రైవర్లను కలిసినప్పుడు గ్రీన్ టాక్స్ తో పడుతున్న ఇబ్బందులు నా దష్టికి తీసుకువచ్చారు. రహదారుల నిర్వహణ చేయకపోవడం వల్ల ఏ విధంగా నష్టపోతున్నది చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాదిన్నర లోపే ఆ సమస్యలకు పరిష్కారం చూపాం. గత ప్రభుత్వం వాహన మిత్ర పేరిట రూ. 10 వేలు ఇచ్చింది. ఇచ్చిన రూ. 10 వేలు రోడ్ల మీద గుంతలు పూడ్చకపోవడం వల్ల ఆటోలకు మరమ్మత్తులు చేయించుకోవడానికి కూడా చాలేవి కాదు అన్నారు. ఆ సమస్యను పరిష్కరించేందుకు అధికారంలోకి వచ్చిన వెంటనే యుద్ధప్రాతిపదికన రోడ్లకు మరమ్మ త్తులు చేశాం. అవసరం ఉన్న చోట కొత్త రోడ్లు నిర్మించాం. కార్యక్రమంలో రాష్ట్ర రవాణ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యా దవ్, విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్, విజయవాడ సెంట్రల్ శాసన సభ్యులు బొండా ఉమామహేశ్వరరావు, రవాణా శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలపై చర్చకు సిద్ధం..

నంద్యాల, అక్టోబర్ 4: బనగానపల్లెలో ఆటోడ్రైవర్ల సేవలో కార్యక్రమంలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు దక్షిణా కొరియా పర్యటనకు వెళ్లానని తెలిపారు. దక్షిణ కొరియాలో ప్రముఖ కంపెనీలైన ఎల్జీ, కియా వంటి అనేక కంపెనీలను సందర్శించామన్నారు. పోలవరాన్ని పట్టాలెక్కించి, 2028 ఆగష్టు నాటికి నీళ్లివ్వాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని వెల్లడించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. సంక్షేమ పథకాలకు సంబంధించి వైసీపీ నేతలతో చర్చకు ఎక్కడైనా సిద్ధమే సవాల్ చేశారు. గత 5 ఏళ్లలో రాజధాని లేని రాష్ట్రంగా వైసీపీ చేస్తే.. నేడు అమరావతిని పరుగులు పెట్టిస్తున్నామన్నారు మంత్రి. యావత్ దేశం అమరావతి అభివృద్ధి వైపు చూసే పరిస్థితి ఏర్పడిందన్నారు. కూటమి ప్రభుత్వంలో సంక్షేమం %-% అభివృద్ధి సమపాళ్లలో ప్రజలకు అందిస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వంలో అధ్వాన్న, గుంతల రోడ్లతో ఆటోలు, ఇతర వాహనాలు దారుణంగా దెబ్బతిని వాటి రిపేర్ల వ్యయం తడిసిమోపెడు అయ్యేదని విమర్శించారు. రాష్ట్రంలో రూ. 4,500 కోట్లతో రహదారుల పనులు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నా యని తెలిపారు. బనగానపల్లెలో వీధివీధికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్లు వేస్తున్నామని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు.

## అరణి శ్రీనివాస్ కు తప్పని పాత వాసనలు

**తిరుపతి :** తిరుపతి జనసేన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులుపై పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఆగ్రహంగా ఉన్నట్లు కనిపిస్తుంది. వైసీపీ నుంచి వచ్చి పార్టీలో చేరినా ఆరణి శ్రీనివాసులకు తిరుపతి నియోజకవర్గం టిక్కెట్ ఇచ్చారు. టీడీపీ బలంగా ఉన్నప్పటికీ, అక్కడ మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ తనకు కావాలని గట్టిగా కోరినప్పటికీ పవన్ కల్యాణ్ తిరుపతి నియోజకవర్గం సీటును పట్టుబట్టి జనసేన ఖాతాలో వేసుకున్నారు. పొత్తులో భాగంగా రాయలసీమలోని తిరుపతితో పాటు రైల్వే కోడూరు నియోజకవర్గాలను ఎంచుకున్నారు. చంద్రబాబు నాయుడు కూడా నాడు పొత్తులో భాగంగా తిరుపతి సీటును జనసేనకు కేటాయించారు. దీంతో కూటమి గాలిలో ఆరణి శ్రీనివాసులు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. వైసీపీ నుంచి జనసేనలోకి గతంలో చిత్తూరు ఎమ్మెల్యేగా వైసీపీలో ఉన్న ఆయన పార్టీ మారి తిరుపతి జనసేన ఎమ్మెల్యే అయ్యారు. కానీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఆరణి శ్రీనివాసులు పార్టీ క్యాడర్ ను పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. టీడీపీ, జనసేన క్యాడర్ ను పక్కన పెట్టి కొందరు వైసీపీ నేతలకు టచ్ లో ఉన్నారంటూ ఆరో?పణలు పలు దఫాలు ఎదుర్కొన్నారు. జనసేన నాయకులే ఆరణి శ్రీనివాసులుపై ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారు. మరొకవైపు వైసీపీ నేతలు చేస్తున్న విమర్శలకు కూడా ధీటుగా ఆరణి శ్రీనివాసులు స్పందించక పోవడం కూడా ఆరణిపై ఆగ్రహానికి కారణమయిందంటున్నారు. ఉదయం లేచిన దగ్గర నుంచి వైసీపీ మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి తిరుమల తిరుపతి దేవస్థానంపై ఆరోపణలు, విమర్శలు చేస్తున్నప్పటికీ పాత పరిచయాలతో ఆరణి శ్రీనివాసులు స్పందించడం లేదన్న అనుమానం పార్టీ నాయకత్వంలో వక్తమవుతుంది.. ఇటీవల తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులుకు జనసేన అధినేత పవన్ కల్యాణ్ క్లాస్ పీకారని తెలిసింది. ఇలాగైతే ఎలా.. కూటమిలోని మూడు పార్టీల కార్యకర్తలను కలుపుకుని పోవాలని పవన్ కల్యాణ్ చెప్పారట. పాత పరిచయాలుంటే వాటిని వదిలేయాలని, జనసేనలో కొనసాగాలనుకుంటే మారాలని ఆరణి శ్రీనివాసులుకు పవన్ కల్యాణ్ ఒకింత సీరియస్ గానే చెప్పినట్లు తెలిసింది. దీంతో ఆరణి శ్రీనివాసులు ఇటీవల భూమన కరుణాకర్ రెడ్డి చేసే విమర్శలకు స్పందిస్తున్నారనితెలిసింది. మరొకవైపు తిరుపతి నియోజకవర్గంలోని జనసేన నేతల నుంచి కూడా పవన్ కల్యాణ్ ఎప్పటికప్పుడు ఆరణి శ్రీనివాసులుపై పవన్ కల్యాణ్ ఒక కన్నేసి ఉంచినట్లు సమాచారం.

# నివాస ప్రాంతాల నడుమ పందుల గూడు దుర్వాసన ఇబ్బందితో కాలనీవాసులు

నల్లచెరువు, మండలం రిపోర్టర్ - మాలిక్ బాషా (శుభోదయం న్యూస్):

మండల కేంద్రం నల్లచెరువు విజయలక్ష్మి కాలనీ వెనుక ప్రాంతంలో నివాస ప్రాంతాలకు సమీపంలో ఏర్పాటు చేసిన పందుల గూడుతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.వాటి నుండి వెదజల్లే దుర్వాసనతో తమ ఇళ్లకు కిటికీలు,వాకిళ్లు వేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంటోందని వాపోతున్నారు.కాలనీలో పందుల పెంపక దారులు ఉండటంతో ప్రతిరోజు ఆ ప్రాంతంలో అసహనకరమైన దుర్వాసన వ్యాపిస్తుందని తెలుపుతున్నారు. ఉదయాన్నే పందుల మల,మూత్రాలు వ్యర్థాల నుండి దుర్వాసన కలిగిస్తున్నాయని వాపోతున్నారు. వర్షాకాలంలో ఈ పరిస్థితి మరింత దారుణంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వీధులలో నడుచుకుంటూ వెళ్లేటప్పుడు వాటి నుండి వచ్చే దుర్వాసన కారణంగా చిన్న పిల్లలు,వృద్ధులకు శ్వాసకోశ సమస్యలు,జ్వరం,చర్మ రోగాలతో బాధపడుతున్నారని చెపుతున్నారు.ఈ విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఫలితం లేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.గతంలో కూడా వాటిని తొలగించాలని కాలనీ వాసుల నుండి సంతకాల సేకరించి సంబంధిత అధికారులకు అందించినప్పటికీ పట్టించుకున్న



పాపాన పోలేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే పందుల గూడు యజమానులు మాత్రం తమ జీవనాధారం పందుల పెంపకమేనని చెప్తున్నారు. ఇప్పటికైనా అధికారులు,ప్రజాప్రతినిధులు స్పందించి ప్రజల సమస్యలు పరిగణలోకి తీసుకొని ఇటు పందుల పెంపకందారుడికి, అటు ప్రజలకు సమస్యలు లేకుండా తగిన పరిష్కారం చూపాల్సిన అవసరం ఎంతైనా ఉందని కాలనీవాసులు కోరుతున్నారు.

## వీధి కుక్కల పై చర్యలు తీసుకోండి

గుంతకల్లు ప్రతినిధి, పల్లె రామాంజనేయులు (శుభోదయం న్యూస్):



మా వీధిలో వందల వీధి కుక్కలు ఉన్నాయి ఇప్పటికే చిన్నారులను పెద్దవాళ్లను అవి దాడి చేసి కరిచి వేచాయి అయినా మున్సిపల్ అధికారులు ఏ మాత్రం పట్టించు కోవడం లేదు ఆరోపిస్తూ పట్టణంలోని నాగప్ప కాలనీ చెందిన మహిళలు శనివారం ఓ వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ వీధి కుక్కల పై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు

## నీటి వనరులను వృధా చేయకండి అంగన్వాడి సూపర్వైజర్ పద్మావతి

గుంతకల్లు ప్రతినిధి, పల్లె రామాంజనేయులు (శుభోదయం న్యూస్):



నీటి వనరులను వృధా చేయకూడదని అంగన్వాడి సూపర్వైజర్ పద్మావతి సూచించారు శనివారం మస్తాన్పేట్ లోని అంగన్వాడి కేంద్రంలో పోషణ మహోత్సవాల లో భాగంగాచిన్నారుల తల్లిదండ్రులతో ఆమె సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పేర్కొన్నారు అనంతరము చిన్నారుల తల్లులతో కాలుష్య నివారణకు అందరూ పాటుపడాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు శాంతి ,నాగమణి పాల్గొన్నారు

## శ్రీకాళహస్తి ఆలయ బోర్డు డైరెక్టర్గా చింతలపూడి వాసుకి దక్కిన అరుదైన గౌరవం

ఏలూరు జిల్లా, ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్):



శ్రీకాళహస్తి ఆలయ బోర్డు డైరెక్టర్ గా నియమితులైన సందర్భంగా చింతలపూడి మండలం ప్రగడవరం పంచాయతీ లో టీడీపీ సీనియర్ కార్యకర్త కొప్పెర్ల నాగరాజు, శాసన సభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్ ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు, నేను పార్టీకి చేసిన సేవలను గుర్తించి నాకు ఇంత మంచి పదవి ఇచ్చినందుకు ఎంపీ శ్రీ పుట్ట మహేష్ కుమార్ కి, మన ప్రియతమ శాసనసభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్ కి, కూటమి ప్రభుత్వానికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అలాగే నన్ను నమ్మి నాకు అప్పగించిన ఆలయ డైరెక్టర్ బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తానని తెలియజేశారు, ఈ సందర్భంగా శాసనసభ్యులు వారు శాలువా కప్పి నాగరాజు కు శుభాకాంక్షలు తెలియ జేసారు.

## ప్లాస్టిక్ ను నిర్మూలిద్దాం ప్రకృతిని కాపాడుకుందాం






కర్నూలు జిల్లా, స్టాఫ్ రిపోర్టర్ పి నాగరత్నం (శుభోదయం న్యూస్):

కర్నూలు జిల్లా సి బెళగల్ మండల కేంద్రంలోని అంగన్వాడి సెంటర్ 4 నందు 8వ రాష్ట్రీయ పోషణ మాసం 2025 కార్యక్రమంలో భాగంగా ఈరోజు పర్యావరణ పరిరక్షణ మరియు పోషక ఆహారం ఆపార్ ఐడి ప్రాముఖ్యత గురించి పిల్లల తల్లులకు అంగన్వాడి టీచర్ ఆర్ మహేశ్వరి వివరిస్తూ ప్రభుత్వం అందించే పోషక ఆహారముతో పాటు చిరుధాన్యాలు పిల్లలకు బాలింతలకు గర్భవతులకు అవసరము అని తెలియజేశారు మరియు ప్రతి పిల్లలకు ఆపార్ ఐడి నంబర్తో ప్రాథమిక విద్య పాఠశాలలో చేరుటకు ఈ ఆపార ఐడి అవసరము మరియు ఆధార్ కార్డు ఎలాగున్నావ్ ఆపర్ ఐడి పిల్లలకు జీవితాంతం అవసరము అని వివరిస్తూ అంగనవాడి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకొని పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటి ప్లాస్టిక్ లేని ప్రపంచం కోసం కృషి చేద్దాం, పర్యావరణానికి కాపాడుకుందాం ప్రతి ఇంటి లో ప్రతి వీధిలో ప్లాస్టిక్ ని నిషేధిద్దాం ఇది అందరం పాటిద్దామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పిల్లలు పిల్లల తల్లులు అంగన్వాడీ ఆయా జ్యోతి పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు అండగా కూటమి ప్రభుత్వం

కర్నూలు జిల్లా, స్టాఫ్ రిపోర్టర్ పి నాగరత్నం (శుభోదయం న్యూస్):

కర్నూలు జిల్లా కోడుమూరులోహట్టహాసంగా ప్రారంభ మైన "ఆటో డ్రైవర్ల సేవలో" కార్యక్రమంలో పాల్గొన్న కొడుమూరు శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరి ,తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఆటో డ్రైవర్ల సేవలో పథకం కొడుమూరు శాసనస భ్యులు బొగ్గుల దస్తగిరి కొడుమూరు టౌన్ లో ఆటో డ్రైవర్ల కు 15000 ఇవ్వడం జరిగినది .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల జీవనోపాధిని గుర్తించి, వారి కుటుంబాలను ఆదుకోవడమే లక్ష్యంగా ఆటో డ్రైవర్ల సేవలో పథకం కింద ప్రతి ఆటో డ్రైవర్కు ?15,000 , స్టేట్ మొత్తం మీద 2,90,669 డ్రైవర్లకు ఆర్థిక సహాయం ప్రతి ఏడాది 436 కోట్లు అందజేస్తున్న మన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి హృదయపూర్వక ధన్యవాద ములు తెలియజేశారు. ఈ చారిత్రాత్మక పథకం ఆటో డ్రైవర్లకు గొప్ప అండగా నిలుస్తోంది అన్నారు.ముఖ్యంగా మన కొడుమూరు నియోజకవర్గానికి మొత్తం 2440 డ్రైవర్లకు మొత్తం మీద 3,66,00000 (మూడు కోట్ల అరబై ఆరు



లక్షలు)రావడం పట్ల మా తరఫున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లు లబ్ధిదారులు మాట్లాడుతూ"మా భవిష్యత్తు కోసం, మా కుటుంబాల కోసం –సీఎం చంద్రబాబు తీసుకొచ్చిన ఈ నిర్ణయం మాకు కొత్త జీవం నింపింది." అని ఆటో డ్రైవర్ల తరఫున ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు, నాలుగు మండల స్థాయి తహసిల్దార్లు ఎంపీడీవోలు అధికారులు ఆటో డ్రైవర్లు, వాహనాదారులు కోడుమూరు ఎంపీడీవో ఏసీ రాముడు కోడుమూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ, టిడిపి నాయకులు కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు..

## పెట్రోల్ బంకులపై చర్యలు తీసుకోండి సిపిఎం

గుంతకల్ ప్రతినిధి, పల్లె రామాంజనేయులు (శుభోదయం న్యూస్):

పట్టణంలో ఉన్న పెట్రోల్ బంకులపై చర్యలు చేపట్టాలని సిపిఎం ఆధ్వర్యంలో శనివారం ఆర్డీవో కార్యాలయంలో అకౌంట్స్ అధికారికి ఓవినిధిపతి మందు చేశారు ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి మారుతీ ప్రసాద్ మాట్లాడుతూ గుంతకల్లు పట్టణంలోని హనుమాన్ సర్కిల్ . పెట్రోల్ బంకు ఒక లోటర్ పెట్రోలు వేస్తే కేవలం 600 మిల్లీలీటర్ల పెట్రోలు మాత్రమే వస్తున్నది ఈనెల రెండవ తేదీన రాత్రి 8 గంటల సమయంలో ఈ బంకులో పెట్రోలు తక్కువగా వచ్చిందని కొంతమంది యువకులు గొడవపడ్డారు పట్టణంలో ఈ రకంగా పెట్రోల్ బంకులలో దోపిడి జరుగుతున్న కూడా తూనికలు కొలతల అధికారులు లంచాలకు అలవాటు పడి ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదు పెట్రోల్ బంకుల యాజమాన్యం కూడా సరైన సమాధానం చెప్పకుండా నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారు ఇటువంటి పెట్రోలు బంకుల దోపిడీ



వలన రోజుకు కొన్ని వేల మంది ప్రజలు నష్టపోతున్నారు కావున రెవెన్యూ అధికారుల వారు వెంటనే పట్టణం లోని అన్ని పెట్రోలు బంకులను తూనికల కొలతల అధికారుల ధ్వార ఎటువంటి అవినీతి లేకుండా పరిశీలన చేయించి దోపిడి, అవినీతి జరుగుతున్న పెట్రోలు బంకులను సీజ్ చెయ్యులని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు సాకే నాగరాజు, జగ్గిలిరమేష్, పట్టణ కమిటీ సభ్యులు రాము నాయక్, సూరి, భాష, తిమ్మప్ప, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు

## ఆటో డ్రైవర్ల సేవ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ రితేష్ రెడ్డి.

బద్వేల్ నియోజకవర్గం, రిపోర్టర్ శివారెడ్డి(శుభోదయం న్యూస్):



ఈ పథకం ద్వారా ఒక్కొక్క ఆటో డ్రైవర్ ఖాతాలో 15000 జమ కావడంతో తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తు భారీగా ఆటోలతో ర్యాలీ. ర్యాలీ అనంతరం ఆటో డ్రైవర్ల సమస్య లపై మాట్లాడుతూ ఫిట్నెస్ సర్టిఫికెట్ల కోసం కడపకు వెళ్లి ఇబ్బందులు పడుతున్నారని నా దృష్టికి వచ్చింది ,ఈ సమస్యను మన ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లి బద్వేల్ లోనే ఆర్టీవో ఆఫీసు సేవలు కొనసాగే తట్టు చేస్తానని హామీ ఇచ్చారు... రితేష్ రెడ్డి తో పాటు బిజెపి పార్లమెంట్ సభ్యుడు బొమ్మన సుబ్బరాయుడు మరియు బిజేపి జనసేన నాయకులు బద్వేలు ఆర్డివో అన్ని మండలాల తహసిల్దార్ మరియు రవాణా మరియు పోలీస్ అధికారులు పాల్గొన్నారు...

## క్రీడలను స్ఫూర్తిగా తీసుకోవాలి స్వామిదాస్ మాదిగ


గుంతకల్లు ప్రతినిధి, పల్లె రామాంజనేయులు(శుభోదయం న్యూస్):



క్రీడలను క్రీడాకారులు స్ఫూర్తిగా తీసుకోవాలని గెలుపు ఓటమి సహజమని వీటిని స్ఫూర్తిగా తీసుకొని ముందు పోవాలని ఎమ్మార్పీఎస్ నాయకులు సోమదాసు మాదిగ పేర్కొన్నారు భగత్ సింగ్ 19వ జయంతి సందర్భంగా డివైఎఫ్ కార్యదర్శి కసాపురం రమేష్ ఆధ్వర్యంలో శనివారం కసాపురం మారుతి నగర్ లో క్రికెట్ పోటీలు ప్రారంభమయ్యాయి ఈ సందర్భంగా స్వామిదాస్ మాదిగ టాస్ వేశారు అనంతరం మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు ప్రతి ఒక్కరూ క్రీడలలో పాల్గొనాలని అప్పుడే ఆరోగ్యంతో పాటు ఉల్లాసం కూడా వస్తుంది అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు శ్రీనివాసులు, సుధాకర్,ఎంపీటీసీ రామాంజనేయులు మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, చంద్రారెడ్డి, శీన, రవి, డేవిడ్ పాల్గొన్నారు

## పండుగ వాతావరణాన్ని తలపిస్తున్న ఆటో డ్రైవర్ల చెక్కుల పంపిణీ


ఏలూరు జిల్లా, ప్రతినిధి- ప్రసాద్ (శుభోదయం న్యూస్ ):




ఏలూరు జిల్లా చింతలపూడిలో ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ ఆధ్వర్యంలో 2.31,45000 రూపాయల చెక్కును ఆటో డ్రైవర్ లకు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆటో డ్రైవర్లకు 15000 రూపాయలు లబ్ధి చేకూర్చిన ఘనత చంద్రబాబు నాయుడుకి చెందుతుందని ఎమ్మెల్యే రోషన్ అన్నారు. కూటమి ప్రభుత్వంలో ఎన్నికలలో హామీ ఇవ్వకపోయినా ఆటో డ్రైవర్ లకు 15000 ఇవ్వాలని కూటమి ప్రభుత్వం ఆలోచన చేసిందని ఎమ్మెల్యే రోషన్అన్నారు.మహిళలకు శ్రీ శక్తి పథకం ద్వారా లబ్ధి చేకూర్చిందని అన్నారు. ప్రతి ప్రతి మహిళలకు నెలకు 1500 రూపాయలు ఆదా చేసుకుంటుందని, కుటుంబానికి భరోసాగా నిలుస్తుందని ఎమ్మెల్యే రోషన్ అన్నారు. కిసాన్ పథకం ద్వారా రైతులకు కేంద్ర ప్రభుత్వం ద్వారా 2వేలు కూటమి ప్రభుత్వం 4 వేలు ద్వారా లబ్ధి చేకూర్చుంది. తల్లికి వందన పథకం ద్వారా, ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం అందజేయడం జరిగిందన్నారు.విద్యార్థుల చదువు విషయంలో, వారి హెల్త్,విషయంలో ఎడ్యుకేషన్ మినిస్టర్ నారా లోకేష్ ఎక్కడ రాజి పడటం లేదని, డొక్క సీతమ్మ పథకం ద్వారా విద్యార్థులకు సన్నబియ్యంతో భోజనం పెడుతున్నారు. అని అన్నారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

## టిడిపి తెలుగు యువత ఉపాధ్యక్షులు కర్లకుంట మనోజ్ జన్మదిన వేడుకలు

బద్వేల్ నియోజకవర్గం, రిపోర్టర్ శివారెడ్డి(శుభోదయం న్యూస్ ):



బద్వేల్ నియోజకవర్గం తెలుగుయువత ఉపాధ్యక్షులు కర్లకుంట మనోజ్ పుట్టినరోజు సందర్భంగా వారి స్నేహితులతో కలిసి కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని ప్రత్యేక దర్శనం దర్శించుకోవడం జరిగింది

# జీఎస్టీ 2.0 పై అవగాహన సదస్సు





కర్నూలు జిల్లా, స్టాఫ్ రిపోర్టర్ పి నాగరత్నం (శుభోదయం న్యూస్):

కర్నూలు జిల్లా సి.బెళగల్ మండల కేంద్రం నందు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమమును సి.బెలగల్ మండల కేంద్రంలో నిర్వహించారు, జీఎస్టీ అవగాహన కార్యక్రమంలో జీఎస్టీ నోడల్ అధికారి వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జీఎస్టీ విధానం ప్రయోజనాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ఈ జీఎస్టీ 2.0 విధానం ఒక వరంగా మారింది. సాధారణ అవసరమైన వస్తువులపై పన్నులు తగ్గించడంతో ప్రతి కుటుంబానికి సంవత్సరానికి సగటున రూ.15,000 వరకు ఆదా అవుతుంది. వ్యాపారులకు అడ్డంకులు తగ్గడంతో వారి వ్యాపారాలు మరింత సులభతరమవుతున్నాయి. వలన ప్రజల జీవన ప్రమాణం మెరుగుపడుతుంది" అని అన్నారు. కూరగాయ నూనెలు, దుస్తులు, పాదరక్షలు, ఇనుము, సిమెంట్ వంటి వస్తువులపై కేవలం 5% మాత్రమే విధించబడింది. టీవీలు, ఫ్రిజ్‌లు, వాషింగ్ మెషీన్లు వంటి వస్తువులపై 18% ఉండటం కూడా గత పన్నుల కంటే తక్కువగానే ఉందని తెలిపారు. "కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం అంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదల కోసం, మధ్యతరగతి వర్గాల కోసం ఆర్థిక భారాన్ని తగ్గించే విధానాలు తీసుకువస్తోంది. దేశవ్యాప్తంగా సుమారు 99% అవసరమైన వస్తువులపై 18% కంటే తక్కువ జీఎస్టీ ఉండటం వలన సాధారణ ప్రజలకు ఊరట లభిస్తోంది. కేవలం 1% వస్తువులపైనే 28% జీఎస్టీ విధించబడింది" అని అధికారులు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయిఅధికారులు ఎంఈఓ జ్యోతి, డిప్యూటీ ఎంపీడీవో మహేశ్వరి, ఏవో శ్రీనివాసులు,వెలుగు ఏపీఎం రమేష్ వెలుగు సీసీలు, పొదుపు లక్ష్మి గ్రూపు యామినేటర్లు ,సభ్యులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ల సేవలో భాగంగా ఆటో నడిపి సందడి చేసిన ఎమ్మెల్యే చిర్రీ

ఏలూరు జిల్లా, ప్రతినిధి -ప్రసాద్(శుభోదయం న్యూస్ ):



ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండల కేంద్రంలోని ఏఎంసీ గ్రౌండ్ లో ఆటో డ్రైవర్ల సేవలో భాగంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు నేరుగా ఆటో నడిపి ర్యాలీలో పాల్గొని అందరిని ఆకట్టుకున్నారు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ**

ఆటో డ్రైవర్ల సంక్షేమం పట్ల కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత బస్సు సౌకర్యం కారణంగా ఆటో డ్రైవర్ల కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ఉండటానికి ప్రతి ఏడాది 15 వేల రూపాయలు ప్రత్యేకంగా అందజేయడం గొప్ప సంక్షేమ కార్యక్రమం అని పేర్కొన్నారు. ఆటో డ్రైవర్లు రాత్రింబవళ్లు శ్రమించి ప్రజలకు సేవలందిస్తున్నారని, వారి కుటుంబాలకు భవిష్యత్తులో మరిన్ని సౌకర్యాలు అందించే దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రై కార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్, బిజెపి రాష్ట్ర నాయకురాలు నిర్మల కిషోర్, బిజెపి ఇంచార్జ్ కొండేపర్తి రామకృష్ణ, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి, జిల్లా నాయకులు కరాటం ఉమా, గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ పాదం కృష్ణ, టిడిపి సీనియర్ నాయకులు శీలం వెంకటేశ్వరరావు, జయవరపు శ్రీరామ్మూర్తి, పారేపల్లి రామారావు, అలాగే కూటమి పార్టీల మండల, టౌన్ ప్రెసిడెంట్లు, సొసైటీ చైర్ పర్సన్స్, నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు విశేషంగా పాల్గొన్నారు.

## సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్"కార్యక్రమంలో భాగంగా ట్రాక్టర్ నడిపిన ఎమ్మెల్యే చిర్రీ

ఏలూరు జిల్లా, ప్రతినిధి -ప్రసాద్(శుభోదయం న్యూస్ ):



ఏలూరు జిల్లా కోయిలగూడెం మండల కేంద్రంలోని ట్రాక్టర్ ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఈ ర్యాలీకి ప్రత్యేక ఆకర్షణగా పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ పాల్గొని రైతాంగ సమస్యలు, అభివృద్ధి దిశగా తీసుకుంటున్న చర్యలను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతుల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న పథకాలను వివరించి, ఇలాంటి ర్యాలీల ద్వారా ప్రజల్లో అవగాహన పెంపొందుతుందని అన్నారు. రైతాంగం బలపడితేనే గ్రామీణాభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన నొక్కిచెప్పారు.కార్యక్రమంలో రాష్ట్ర ట్రై కార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్, బిజెపి రాష్ట్ర నాయకురాలు నిర్మల కిషోర్, బిజెపి ఇంచార్జ్ కొండేపర్తి రామకృష్ణ, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి, జిల్లా నాయకులు కరాటం ఉమా, గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ పాదం కృష్ణ, టిడిపి సీనియర్ నాయకులు శీలం వెంకటేశ్వరరావు, జయవరపు శ్రీరామ్మూర్తి, పారేపల్లి రామారావు, కూటమి పార్టీల మండల ప్రెసిడెంట్లు, టౌన్ ప్రెసిడెంట్లు, సొసైటీ చైర్ పర్సన్స్, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ర్యాలీ ఉత్సాహభరితంగా సాగి ప్రజల్లో ఉల్లాసాన్ని నింపింది.

## శాప్ డైరెక్టర్ జగదీశ్వరి ని మర్యాదపూర్వకంగా కలిసిన కరస్పాండెంట్

-ఆలపాటి సంధ్య

పోలవరం, ప్రతినిధి(శుభోదయం న్యూస్):






పోలవరం మండలం చేగొండపల్లి గ్రామంలో ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి ని ఆమె క్యాంప్ కార్యాలయంలో నెల్లూరు జిల్లా విద్యార్థి స్కూల్ కరస్పాండెంట్ ఆలపాటి సంధ్య, పోలవరం తెలుగు మహిళ వల్లభనేని మంగతాయారు మర్యాదపూర్వకంగా కలిశారు. అలాగే ఏపీ స్పోర్ట్స్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరిని పూలమాల వేసి సాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఇరువురూ పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## శ్రమజీవుల కష్టం రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది

**సీఎం, డిప్యూటీ సీఎం చిత్రపటాలకు పాలాభిషేకం**

సిద్ధవటం మండలం, విలేఖరి జాకీర్ హుస్సేన్(శుభోదయం న్యూస్)



ఆటో డ్రైవర్ల శ్రమజీవుల కష్టానికి రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి మీకు అండగా నిలబడి ఏడాదికి 15, 000 ఆర్థిక సహాయం అందించడంపై మండల కేంద్రమైన సిద్ధవటం బస్టాండ్ కూడలిలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు ఆటో కార్మికులు ఏర్పాటుచేసిన పాలాభిషేకం కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త అతి కారి కృష్ణ పాల్గొన్నారు ఆటో కార్మికులు ఆయనకు ఘనంగా సత్కరించి సంబరాలు చేసుకున్నారు ఈ సందర్భంగా పార్లమెంటు సమన్వయకర్త అతి కారి కృష్ణ మాట్లాడుతూ ఆటో కార్మికుల సంక్షేమహానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి చెప్పిన వాగ్దానం ప్రకారం అర్హులైన ఆటో, రిక్షా, క్యాబ్ మోటర్ క్యాట్ డ్రైవర్లకు ఏడాదికి 15 వేలు చొప్పున అందిస్తుందని కార్మికుల సమస్యల పట్ల మా ప్రభుత్వం చిత్తశుద్ధితో పరిష్కారం చేయడానికి ఎల్లవేళలా కృషి చేస్తుందని కూటమి ప్రభుత్వంలో సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి తప్ప అరాచ పాలన కొనసాగదని వైసిపి ఐదేళ్ల పాలనలో అరాచకాలు విధ్వంసాలు తప్ప అభివృద్ధి శూన్యమని ఎన్నికల సమయంలో ఆటో డ్రైవర్లకు హామీ ఇవ్వనప్పటికీ ఆటో డ్రైవర్లకు సహాయం అందించాలని నిర్ణయించి ఆ హామీ నెరవేర్చి కార్మికులకు అండగా మా ప్రభుత్వం నిలబడిందని అన్నారు అనంతరం ఆటో కార్మికులతో బస్టాండ్ పోలీస్ లైన్, బ్రాహ్మణ వీధి మీరుగా ర్యాలీ లో కొనసాగారు ఈ కార్యక్రమంలో ఆటో కార్మికులు జనసేన పార్టీ నేతలు చిన్న వెంకటయ్య, సర్పంచ్ ప్రతినిధి ఓబులయ్య, మహబూబ్ బాషా విజయ్ పసుపులేటి గంగయ్య మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పందిటి హరీష్ కి ఘన సన్మానం చేసిన పట్టణ ఆర్యవైశ్యులు.

పామూరు మండలం, రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్)



జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా పందిటి హరీష్ పామూరు వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం కమిటీ వారు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ కోట నరసింహారావు గారు, సెక్రటరీ గాధంశెట్టి గురునారాయణ గారు, క్యాషియర్ దరిశి రాజేష్ గారు, కమిటీ వారైన మంచికంటి మధు గారు, కొత్తూరి గోపాల్ గారు, పామూరు ఆర్యవైశ్య పట్టణ ప్రముఖులు మరియు ఆర్యవైశ్య సోదర సోదరీమణులు పాల్గొన్నారు

## శ్రీ రేణుక వీయస్ఆర్ రెసిడెన్సీ గృహప్రవేశ మహోత్సవం

మోపిదేవి మండలం, (శుభోదయం న్యూస్):



సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానమునకు వచ్చే భక్తుల సౌకర్యం కోసం మోపిదేవి మండలం కోసూరువారిపాలెం గ్రామ ప్రముఖులు కోసూరు నరేష్ ఆధ్వర్యంలో మోపిదేవి దేవస్థానం ఎదురుగా నూతనముగా నిర్మించిన శ్రీ రేణుక వీయస్ఆర్ రెసిడెన్సీ గృహప్రవేశ మహోత్సవం ప్రత్యేక పూజలు యాగాది క్రతువులతో ఘనంగా జరిగింది. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, నియోజకవర్గ మండలి వెంకట్రామ్ ముఖ్య అతిథులుగా విచ్చేసి పూజా కార్యక్రమాల్లో శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కోసూరు నాగమల్లేశ్వరరావు, కోసూరు నవీన్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## శుభోదయం వార్తకు స్పందించిన ఎంపీడీవో

నెల్లూరు జిల్లా, ప్రతినిధి శ్రీనివాసులు(శుభోదయం న్యూస్)



సైదాపురం మండలంలోని ఆర్.ఆర్ పురం గ్రామం గురించి సెప్టెంబర్ 6 న శుభోదయం ప్రచురించిన వార్త కు స్పందించిన నూతన యం పి డివో. యం. వి. రామ్మోహన్ రెడ్డి గ్రామం లోని ముళ్ల పొదలను పంచాయతీ వారిచే జేసీబీ యంత్రం తో తొలిగించినారు. సంవత్సరం నుండి వీధి లైట్లు లేని ఈ గ్రామానికి వీధి లైట్లు వేయించి గ్రామ ప్రజల మన్నలను పొందినారు.

## అన్నదాన కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి

పోలవరం ప్రతినిధి (శుభోదయ న్యూస్):





పోలవరం మండలం చేగొండపల్లి గ్రామంలో దేవీ నవరాత్రుల ఉత్సవాలు సందర్భంగా భారీగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి పాల్గొన్నారు. అనంతరం ఆమె చేతుల మీద భక్తులకు ఆమె స్వయంగా వడ్డించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి కొవ్వాసు జగదేశ్వరి పదివేల రూపాయలు విరాళంగా ఇచ్చారని కమిటీ సభ్యులు తెలిపారు. గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాల నుంచి సుమారు రెండు వేల మంది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాలను స్వీకరించాలని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ల సేవలో పథకం కార్యక్రమంలో ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి






శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు

(శుభోదయం న్యూస్):

ఆటో డ్రైవర్ల సేవ పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల.వెంకట సుధీర్ రెడ్డి స్వయంగా ఆయన స్వగ్రామైన ఊరందూరు నుంచి ఎస్.ఎల్.వి కళ్యాణ మండపం పానగల్లు వరకు ఆటో నడుపుకుంటూ ర్యాలీలో ఆటో డ్రైవర్ గా మారి ప్రజల్లో ఉత్సాహం నింపారు.ఈ సందర్భంగా ఆయన ఆటో డ్రైవర్లతో కష్టాలు,సమస్యల గురించి మాట్లాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆటో డ్రైవర్ల ఖాతాలో 15వేల రూపాయలు చొప్పున జమ చేయనున్నట్లు తెలిపారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో 1883 మందికి లబ్ధి పుణ్యం పొందింది అన్నారు. ఆటో డ్రైవర్ల సేవలో 436 కోట్ల మేర వారి ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడుకి,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి,నారా లోకేష్ కి మరియు స్థానిక ఎమ్మెల్యే ని సన్మానించి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏర్పేడు మండల అధ్యక్షులు పేరం.నాగరాజు నాయుడు,తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు,పలువురు అధికారులు,కార్యకర్తలు,ఆటో డ్రైవర్లు,వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహన్ని ఆవిష్కరించిన హిందూపురం ఎంపీ బి కే పార్థసారథి








తనకల్లు మండలం, రిపోర్టర్ రవీంద్ర

(శుభోదయం న్యూస్):

తనకల్లు మండలంలోని కొక్కంటి క్రాస్ లో శనివారం అంబేద్కర్ విగ్రహాన్ని హిందూపురం పార్లమెంట్ సభ్యుడు పార్థసారథి ఆవిష్కరించారు. ఆయన వెంట కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఉన్నారు .ఆయన మాట్లాడుతూ ఈరోజు ఒక పండగ తనకల్లు మండలం కొక్కంటి క్రాస్ హెడ్ క్వార్టర్ లో 25 సంవత్సరాల దళితులు అంబేద్కర్ విగ్రహం పెట్టాలని ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నారు గత ప్రభుత్వంలో దళితులు గుంతలు తీయడం పాలకులు పూడ్చేయడము ఇలా 25 సంవత్సరాల నుండి అనేక కష్టాలు అనుభవించిన దళితులకు 20 24 సంవత్సరంలో రాష్ట్రంలో మహాకూటమి అధికారం రావడం కదిరి నియోజవర్గం నుంచి మన ప్రియతమ నాయకుడు కందికుంట వెంకటప్రసాద్ అన్న గారు ఎమ్మెల్యే కావడం కొక్కంటి క్రాస్ లేక్ అడుగుపెట్టి దళితులకు నేనున్నాను మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం పెట్టి మీరు 25 సంవత్సరాలు కనిన కలలను నిజం చేస్తానని నిరూపించుకున్న బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బీసీల ముద్దుబిడ్డ శ్రీ కందికుంట వెంకటప్రసాద్ అన్న గారికి తనకల్లు మండలంలో ఉన్నటువంటి దళితులే కాదు అన్ని వర్గాల ప్రజలు కూడా ఈరోజు రుణపడి ఉంటారని పలువురు కొనియాడారు బాలసముద్రం పంచాయతీలో ఫస్ట్ టైం ఒక విగ్రహాన్ని ఆవిష్కరించినందుకు అది కూడా భారత రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆవిష్కరించినందుకు బాలసముద్రం పంచాయతీలో ఉన్నటువంటి ప్రజలు ఎమ్మెల్యే గారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు అదేవిధంగా బాలసముద్రం పంచాయతీ విగ్రహం కమిటీ దళిత నాయకులకు ప్రత్యేకమైన శుభాకాంక్షలు ఈ కార్యక్రమంలో బి.కె పార్థసారథి గారు కందికుంట వెంకటప్రసాద్ అన్నగారు వాల్మీకి పవన్ కుమార్ రెడ్డి గారు బంగారు కృష్ణమూర్తి ఎమ్మార్వో గారు ఎంపీడీవో గారు శంకర్ నాయుడు గారు రాజారెడ్డి గారు హాస్పిటల్ డెవలప్మెంట్ డైరెక్టర్ సోంపాలెం నాగభూషణం మాజీ సర్పంచ్ గోవిందు మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి తెలుగు యువత అధ్యక్షుడు కావడి ప్రవీణ్ కుమార్ క్లస్టర్ ఇంచార్జి మల్లికార్జున మల్లెపూల రవి మీ రాశి వేమ నారాయణ జరిపిటి రవి పులి కంటి నరసింహులు జమ్ము శివ హరి భావన ఆదినారాయణ లక్ష్మన్న తవళం రమణయ్య కోరే మహేష్ వేణుగోపాల్ నాయుడు ఎస్సీ సెల్ రాజశేఖర్ చిన్నప్ప రెడ్డప్ప రెడ్డి మంజునాథ గంగులప్ప వెంకటేశు వెంకటనారాయణ నర్సింలు ఓబులేసు రమేష్ కదిరప్ప కుల్లయప్ప తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు

# ఆపరేషన్ కొండాపూర్
# 3,600 కోట్ల స్థలాలకు రక్షణ

**హైదరాబాద్ :** హైదరాబాద్ మహానగరంలో ప్రభుత్వ భూముల ఆక్రమణలు, కబ్జాలకు గురైన భూములను రక్షించే ప్రక్రియను హైడ్రా విజయవంతంగా చేస్తోంది. హైడ్రా అధికారులు చేపడుతున్న కఠిన చర్యలు మరోసారి చర్చనీయాంశమయ్యాయి. రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలంలోని కొండాపూర్‌లో ఏకంగా రూ.3,600 కోట్ల విలువైన 36 ఎకరాలను హైడ్రా అధికారులు రక్షించారు. ప్రభుత్వ భూమిని కాపాడేందుకు 'హైడ్రా' సంస్థ భారీ ఎత్తున కూల్చివేతల ఆపరేషన్ చేపట్టింది. ఈ కూల్చివేతలు కేవలం ప్రభుత్వ ఆస్తిని రక్షించడం మాత్రమే కాకుండా, భూ కబ్జాదారులకు బలమైన హెచ్చరికగా నిలిచాయి.ఆర్టీఏ కార్యాలయం పక్కనే ఉన్న భిక్షపతి నగర్ ఏరియాలో ఆపరేషన్ కొండాపూర్ హైడ్రా చేపట్టింది. సర్వే నంబర్ 59లో ఉన్న ఈ 36 ఎకరాల ప్రభుత్వ స్థలంలో కొంతమంది వ్యక్తులు ఆక్రమించారు. తాత్కాలిక నిర్మాణాలు చేపట్టారు. వ్యాపార కార్యకలాపాలు చేపట్టారు. దీనిపై హైడ్రాకు అనేక ఫిర్యాదులు వచ్చారు. ఈ ఫిర్యాదులతో కదలిన అధికారులు చర్యలకు ఉపక్రమించారు. పకడ్బందీగా ఆక్రమణలు తొలగించారు. దీనిపై హైకోర్టులో కేసు నడుస్తోంది. అయితే ఈ విచారణలో భాగంగా ఆక్రమణలు తొలగించాలని అధికారులను హైకోర్టు ఆదేశించింది. హైకోర్టు ఆదేశాల మేరకు హైడ్రా సిబ్బంది ఈ ఆక్రమణల తొలగింపును అత్యంత పకడ్బందీగా చేపట్టారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉండేందుకు, ఆ ప్రాంతంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారుపూర్తి బందోబస్తుతో ఆపరేషన్ చేపట్టిన అధికారులు ఆ ప్రాంతంలోకి ఎవరినీ అనుమతించలేదు. దాదాపు రెండు కిలోమీటర్ల పరిధిలో కారిడార్లు ఏర్పాటు చేశారు. స్థానికులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నారు. తాత్కాలికంగా ఏర్పాటు చేసిన షెడ్లను తొలగించారు. అది ప్రభుత్వ భూమి అని చెప్పే బోర్డులు ఏర్పాటు చేశారు. చుట్టూ కంచెను ఏర్పాటు చేశారు.



**రూ. 3,600 కోట్ల విలువైన భూమి కబ్జా వెనుక ఆంతర్యం**

కొండాపూర్ ప్రాంతం హైదరాబాద్ నగరంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న, అత్యంత విలువైన స్థిరాస్తి మార్కెట్‌లలో ఒకటి. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, సర్వే నంబర్ 59లోని ఈ 36 ఎకరాల ప్రభుత్వ భూమి విలువ దాదాపు రూ. 3,600 కోట్లు ఉంటుందని అంచనా. హైడ్రా చేపట్టిన ఈ ఆక్రమణల తొలగింపులో మరో కోణం వెలుగు చూసింది. తమ భూములు గత 60 ఏళ్లుగా తమ అధీనంలోనే ఉన్నాయని కొంతమంది రైతులు చెబుతున్నారు. భూమిని ఆక్రమించుకున్న కొందరు వ్యక్తులు, వ్యాపారం చేసుకుంటున్న వారు, తాత్కాలిక షెడ్లు వేసుకున్న వారు కాకుండా, ఈ భూమిపై తమకు హక్కు ఉందని రైతులు చెబుతున్నారు. అధికారులు హైకోర్టు తీర్పు మేరకు చర్యలు చేపట్టినప్పటికీ, రైతుల 60 ఏళ్ల అధీనంపై ఉన్న వాదన చట్టపరమైన సవాళ్లకు దారి తీసే అవకాశం ఉంది. అయితే, ఈ ఆక్రమణ తొలగింపు చర్య హైకోర్టు ఆదేశాల మేరకు జరగడంతో, ప్రభుత్వపరంగా పాలనాపరమైన చర్యలు వేగంగా పూర్తయ్యాయి. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత హైదరాబాద్‌లో భూ వివాదాల పరిష్కారం, ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇచ్చేందుకు హైడ్రాను పటిష్టం చేసింది. ఎన్ని వివాదాలు, సమస్యలు వచ్చినా ముందుకెళ్లేలా చర్యలు తీసుకున్నారు.

## మండల కార్యాలయంలో సర్వసభ్య సమావేశం

నెల్లూరు జిల్లా, ప్రతినిధి శ్రీనివాసులు(శుభోదయం న్యూస్):



మండల కార్యాలయం నందు ఈరోజు నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఎం.పీ.డీవో కి వివిధ శాఖలవారు మండలంలో చేపట్టిన కార్యక్రమాల గురించి వివరించినారు. ముఖ్యంగా విద్యా, వైద్యం మరియు సైదాపురం నుంచి దేగపూడి దాకా అధ్వానంగా ఉన్న రోడ్డును తాత్కాలికంగా మరమ్మత్తులు చేయించాలని ఆర్ అండ్ బి వారికి సూచనలు ఇవ్వడం జరిగినది. మరియు మండలంలోని తాగునీరు ఆర్వో ప్లాంట్ల పనితీరుపై చర్చించడం జరిగినది. ఈ సమావేశంలో ఎమ్మార్వో సుభద్ర. ఎం.పీ.డీవో ఎం. వి. రామ్మోహన్ రెడ్డి మరియు ఏపి.యం.రాధా జడ్పిటిసి పోలయ్య. సొసైటీ అధ్యక్షులు ఏ సుబ్రహ్మణ్యం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పొన్నంపై అంజన్ ఆగ్రహం

**హైదరాబాద్ :** తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్‌పై సొంత పార్టీ నేత, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో టిక్కెట్ కోసం కాంగ్రెస్ పార్టీలో నాయకుల మధ్య విభేదాలు వెలుగుచూస్తున్నాయి. జూబ్లీహిల్స్ టిక్కెట్ కోసం అంజన్ కుమార్ యాదవ్ ప్రయత్నాలు చేస్తున్నారు. మరోవైపు, హైదరాబాద్ ఇన్‌ఛార్జ్ మంత్రిగా పొన్నం ప్రభాకర్ ఉన్నారు.ఉప ఎన్నికల్లో స్థానికులకు అవకాశం ఉంటుందని, బయటి నుంచి దిగుమతి ఉండదని పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్యలపై అంజన్ కుమార్ యాదవ్ స్పందించారు. పార్టీలో పొన్నం ప్రభాకర్ కంటే తాను సీనియర్ నాయకుడినని చెప్పారు. జూబ్లీహిల్స్ టిక్కెట్ ఎవరికి అనేది అధిష్ఠానం నిర్ణయిస్తుందని, పొన్నం ప్రభాకర్ కాదని విమర్శించారు.కాంగ్రెస్ పార్టీలో ఒకే కుటుంబం నుంచి ఒకరికి మించి ప్రజాప్రతినిధులుగా ఉన్నారని కూడా ఆయన గుర్తు చేశారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఆయన భార్య పద్మావతి, కోమటిరెడ్డి సోదరులు, మల్లు భట్టివిక్రమార్క, ఆయన అన్న మల్లు రవి, వివేక్ కుటుంబంలో ఆయన మంత్రిగా ఉంటే కొడుకు ఎంపీగా, సోదరుడు ఎమ్మెల్యేగా ఉన్నారని గుర్తు చేశారు. తన కుమారుడు ఎంపీగా ఉన్నంత మాత్రాన తనకు ఎమ్మెల్యే టిక్కెట్ ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు.బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ హైదరాబాద్‌లో బీఆర్ఎస్ పార్టీ బలంగా ఉండాలని మహమూద్ అలీకి ఎమ్మెల్సీ ఇచ్చి ఉప ముఖ్యమంత్రిని, హోంమంత్రిని చేశారని గుర్తు చేశారు. నాయిని నర్సింహారెడ్డికి ఎమ్మెల్సీ ఇచ్చి హోంమంత్రిని చేశారని అంజన్ కుమార్ యాదవ్ గుర్తు చేశారు.

## హరీష్ రావు కు ఓ అరుదైన వ్యాధి

**తమకు తామే గొప్పగా ఊహించుకుంటున్నారు**

**అబద్దాలను సిస్సంకోచంగా, నిసిగ్గుగా మాట్లాడుతున్నాడు**

**టీపీసీసీ మీడియా కమిటీ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి ఫైర్**

హరీష్ రావు కు ఓ అరుదైన వ్యాధి సోకిందని,ఈ వ్యాది సోకినవారు తమకు తామే గొప్పగా ఊహించుకుంటారని,అబద్దాలను సిస్సంకోచంగా, నిసిగ్గుగా మాట్లాడుతారని, టీపీసీసీ మీడియా కమిటీ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి విమర్శించారు.శనివారం గాంధీ భవన్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ నార్సిసిస్టిక్ వ్యక్తిత్వం అనే ఈ వ్యాధి మనుషుల్లో మాత్రమే కనిపించే ఒక అరుదైన డిజార్డర్ (రుగ్మత) అన్నారు.ఏదైనా మంచి జరిగితే, దాన్ని తమ ఖాతాలో వేసుకునేందుకు శతవిధాలా ప్రయత్నిస్తారు. ఎన్ని అబద్దాలైనా నిస్సంకోచంగా, నిస్సిగ్గుగా మాట్లాడుతారు.ఈ తరహా నార్సిసిస్టిక్ పర్సనాలిటీ డిజార్డర్ ఉన్న వ్యక్తుల్లో కేసీఆర్ ఒకటో నంబరైతే, హరీశ్ రావు రెండో నంబర్.. నోటికొచ్చిన అబద్ధాన్ని అందంగా, అందరూ నమ్మేలా చెప్పడంలో గోబెల్స్‌ని మించిన వంచకులు వీరిద్దరు.ఓవైపు టిమ్స్ హాస్పిటళ్లను అద్భుతంగా తీర్చిదిద్దే పనిలో ప్రభుత్వం ఉంటే.. పబ్లిసిటీ కోసం హరీశ్‌రావు పాకులాడుతున్నదన్నారు..2014 నుంచి 2023 చివరి వరకూ అధికారంలో ఉన్నది వాళ్లే.. జిల్లాకో నిమ్స్ హాస్పిటల్ కడుతామని 2014 మేనిఫెస్టోలో పెట్టారు.. ఏ జిల్లాలో కట్టారు నిమ్స్..?2016 ఫిబ్రవరిలో, అప్పటి గవర్నర్ ఈఎస్ఎల్ఎన్ నరసింహన్ గాంధీ హాస్పిటల్‌లో పర్యటించి, ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ నగరం నలువైపులా 4 సూపర్ స్పెషాలిటీ హాస్పిటళ్లు అప్పుడు ప్రకటించిండు కేసీఆర్..మళ్లీ 2020లో కరోనా వచ్చే వరకు కూడా ఆరోగ్యశాఖను, హాస్పిటళ్లను పట్టించుకున్న పాపానపోలేదు.కోవిడ్ వచ్చాక నగరం చుట్టూ 4 టిమ్స్‌లు అంటూ.. పాత హామీనే కొత్తగా ప్రకటించారు. గచ్చిబౌలి స్టేడియానికి సంబంధించిన ఓ భవనానికి టిమ్స్ అని బోర్డు తగిలించారు.నాలుగు టిమ్స్‌ల్లో ఒక టిమ్స్‌ను అందుబాటులోకి తీసుకొచ్చామంటూ జబ్బలు చరుచుకున్నారన్నారు..కోవిడ్ తగ్గగానే గచ్చిబౌలి టిమ్స్ మూత పడేశారు.ఇక మిగిలిన 3 టిమ్స్‌ల గురించి 2022 వరకూ అసలు ఊసే లేదు.ప్రజలు, నాటి ప్రతిపక్షం ప్రశ్నించడంతో 2022 ఏప్రిల్‌లో అప్పటి ముఖ్యమంత్రి గారు హడావుడిగా శంకుస్థాపన చేశారు. హాస్పిటళ్ల పేరుతో భూములు బ్యాంకులకు తాకట్టు పెట్టి అడ్డగోలుగా అప్పులు చేశారు. 2023 చివరి వరకూ అధికారంలో వాళ్లే ఉన్నారు.2023లో ఎన్నికలు పూర్తయ్యే నాటికి కనీసం సగం పనులను కూడా పూర్తి చేయలేదు.కానీ, నిర్మాణ వ్యయం అంచనాలను అడ్డగోలుగా పెంచేసి జేబులు నింపుకున్నారని ఆరోపించారు. మేము అధికారంలోకి వచ్చాక అన్ని హాస్పిటళ్ల నిర్మాణాలపై ముఖ్యమంత్రి గారు రివ్యూ చేసి పనులను కొనసాగించాలని ఆదేశించారు.అంచనాల పెంపు అక్రమాలపై విచారణకు ఆదేశించారు.ఓవైపు అక్రమాలపై విచారణ జరిపిస్తూనే, మరోవైపు హాస్పిటళ్ల నిర్మాణాలను వేగంగా పూర్తయ్యేల చర్యలు తీసుకున్నాం.

## రేవంత్ రెడ్డికి దమ్ముంటే సెక్యూరిటీ లేకుండా రమ్మను...

**కొండాపూర్‌లోని భిక్షపతి నగర్‌లో పేదల ఆక్రందన**

**హైదరాబాద్ :** సీఎం రేవంత్ రెడ్డిపై మహిళలు నిప్పులు చెరుగుతున్నారు. ఇందిరా గాంధీ భూములిస్తే.. రేవంత్ రెడ్డి లాక్కుంటున్నాడని మండిపడ్డారు. కొండాపూర్‌లోని భిక్షపతి నగర్‌లో పేదలకు సంబంధించిన నిర్మాణాలను హైడ్రా కూల్చివేయడంతో.. రేవంత్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు.భూముల దందా చేసుకుని బతికే దొంగ రేవంత్ రెడ్డి అంటూ ఓ మహిళ మండిపడింది. రేవంత్ రెడ్డి సెక్యూరిటీ లేకుండ వస్తే ఇక్కడనే పండబెట్టి తొక్కుతం అని హెచ్చరించింది. కేసీఆర్ మా చెలకల జోలికి ఎన్నడు రాలేదు అని మరో మహిళ పేర్కొంది. తులం బంగారం లేదు.. 2500 ఇవ్వలేదు.. పెన్షన్లు లేవు.. కరెంట్ బిల్లులు మాఫీ కాలేదు కానీ.. మా భూముల మీద రేవంత్ రెడ్డి పడిండు అని మరో మహిళ ధ్వజమెత్తింది.మరో వృద్ధురాలు మాట్లాడుతూ.. మా నాన్న పిల్లలు పుట్టకుండా ఆపరేషన్ చేయించుకుంటే ఇందిరా గాంధీ మాకు ఈ భూములు ఇచ్చిందని తెలిపింది. అప్పటి నుండి మమ్మల్ని ఎవరూ ఏం అనలేదు. రేవంత్ రెడ్డి వచ్చి మా భూముల మీద పడ్డాడు. హైడ్రా కూల్చివేతల్లో ఇల్లు పోగొట్టుకున్నానని ఓ వృద్ధురాలు ఆవేదన వ్యక్తం చేసింది.

## అమెరికా గన్ కల్చర్‌కు హైదరాబాద్‌కు చెందిన విద్యార్థి బలి

**హైదరాబాద్ :** అమెరికాలో పెరిగిపోతున్న గన్ కల్చర్ మరో అమాయకుడిని బలి తీసుకుంది. డల్లాస్‌లో నగరంలో ఓ దుండగుడు జరిపిన కాల్పుల్లో హైదరాబాద్‌కు చెందిన ఓ విద్యార్థి మృతి చెందాడు. ఎల్బీ నగర్ పరిధిలోని బిఎన్ రెడ్డి నగర్‌కు చెందిన పోలే చంద్రశేఖర్ 2023లో బిడిఎస్ పూర్తి చేసి.. ఆ తర్వాత ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లాడు. అయితే నేటి తెల్లవారుజామున దుండగుడి కాల్పుల్లో అతను కన్నుమూశాడు. కాల్పులకు పాల్పడింది ఓ నల్ల జాతీయుడని సమాచారం. ఈ ఘటనపై భారత రాయబార కార్యాలయం స్పందించాల్సి ఉంది.

# బిజినెస్

## తగ్గినట్లే తగ్గి మళ్లీ చురకలు అంటిస్తున్న బంగారం ధరలు



ఇంట్లో ఏ శుభకార్యం జరిగినా మహిళలు బంగారు అభరణాలు ధరిస్తారు. ముఖ్యంగా మన తెలుగు రాష్ట్రాల్లోని మహిళలందరూ బంగారానికి ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తారు. అనేక రకాల డిజైన్లతో లక్షల్లో విలువ చేసే కమ్మలు, నెక్లెస్లు, బ్యాంగిల్స్ వంటివి కొనుగోలు చేస్తుంటారు. ఆడవాళ్లకు ప్రతిరోజూ షాపింగ్ చేసిన బోర్ కొట్టదనడంలో ఎటువంటి సందేహం లేదని చెప్పవచ్చు. కాగా గోల్డ్ రేట్లు ఎప్పుడెప్పుడు తగ్గుతాయా? అంటూ మహిళలు వేయి కళ్లతో ఎదురుచూస్తుంటారు. కాస్త పసిడి ధరలు తగ్గుముఖం పట్టగానే బంగారం షాపుల్లో ఎగబడుతారు. అయితే ఇటీవల బంగారం ధరల్లో హెచ్చుతగ్గులు జరుగుతోన్న విషయం తెలిసిందే. ఈ రేట్లతో మహిళల్లో ఓసారి ఉత్సాహం నెలకొనగా... మరోసారి నిరాశకు గురవుతుంటారు. ముఖ్యంగా ఈ మధ్య కాలంలో బంగారం రేట్లు భారీగా పెరుగుతున్నాయి. కొంచెం తగ్గగానే డబుల్, త్రిబుల్ ధర పెరుగుతుంది. ఇవాళ గోల్డ్ ప్రియులకు భారీ షాక్ తగిలింది. నిన్న 22 క్యారెట్లు.. 10 గ్రాముల బంగారం రూ. 1,08, 650 ఉండగా.. నేడు రూ. 800 పెరిగి రూ. 1, 09, 450గా ఉంది. ఇక నిన్న 24 క్యారెట్లు 10 గ్రాముల బంగారం ధర రూ. 1,18, 530 గా ఉంది. నేడు రూ. 870 పెరిగి రూ. 1, 19, 400 గా ఉంది. కాగా ఈ నేపథ్యంలో నిన్నటి ధరతో పోలిస్తే ఇవాళ పసిడి ధరల్లో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి.

## వాట్సాప్‌ను మించిన ఫీచర్స్‌తో స్వదేశీ యాప్ అరట్టై




వాట్సాప్ ప్రతిఒక్కరి ఫోన్లలో ఖచ్చితంగా ఉండే యాప్. మెసేజింగ్ యాప్స్ లో ప్రస్తుతం నంబర్ వన్ స్థానంలో ఉంది. దీనికి పోటీగా చాలా యాప్స్ వచ్చాయి కానీ నిలబడలేక పోయాయి. కాగా ఇప్పుడు వాట్సాప్‌ను బీట్ చేసేందుకు దేశీయ కంపెనీ జోహోకు చెందిన అరట్టై మెసేజింగ్ యాప్ వచ్చింది. కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రదాన్ లాంటి వ్యక్తి స్వయంగా ప్రమోట్ చేయడంతో అరట్టై పేరు వార్తల్లో నిలుస్తోంది. ఇప్పటికే దీనిని ప్లే స్టోర్ లో 50 లక్షలకు పైగా మంది డౌన్ లోడ్ చేసుకున్నారు. ఫీచర్స్ లోనూ వాట్సాప్ కు మించి ఇందులో ఉండటంతో చాలా మందిని అరట్టై ఆకర్షిస్తోంది. అరట్టైలో మీటింగ్స్ పెట్టుకోవచ్చు. ఈ ఆప్షన్ వాట్సాప్ లోనూ ఉంది. కానీ అరట్టైలో పూర్తైన మీటింగ్స్ సమాచారం కూడా సేవ్ అవుతుంది. అదే విధంగా ఇందులో మీడింగ్స్ ముందే షెడ్యూల్ చేసుకోవచ్చు. వాట్సాప్ గ్రూపుల్లో ట్యాగ్ చేస్తే ఆ గ్రూప్ ఓపెన్ చేసి చూడాలి. కానీ అరట్టై లో మిమ్మల్ని ట్యాగ్ చేస్తూ చేసిన సందేశాలన్నీ ఒకేదగ్గర ఉంటాయి. కాబట్టి ప్రతి గ్రూప్ ఓపెన్ చేయాల్సిన అవసరం ఉండదు. వాట్సాప్ లో సేఫ్టీ ఉన్నప్పటికీ యూజర్ల డేటాను టార్గెట్ అడ్వర్టైజింగ్ కు వినియోగించుకుంటుంది. కానీ అరట్టై అలా డేటాను వినియోగించుకోదు. వాట్సాప్ లో మెటా ఏఐ సేవలు అందుబాటులో ఉన్నాయి. దాని వల్ల ఏఐ ఇంటరాక్షన్ కారణంగా ఇబ్బంది కలుగుతుంది. కానీ అరట్టై లో ఏఐ లేకపోవడం వల్ల యాప్ సింపుల్ గా, యూజర్ ఫ్రెండ్లీగా ఉండే అవకాశం ఉంది.

# మ్యూచువల్ ఫండ్స్‌లో మరో 12 కొత్త పథకాలు



ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్‌లో మరో 12 కొత్త ఫండ్స్ అందుబాటులోకి వస్తున్నాయి. వాటితో పాటుగా 3 స్ట్రాటజిక్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్స్ (ఎస్ఎఫ్ఐ)లు సైతం ఉన్నాయి. ఇప్పటికే పలు స్కీమ్స్ సబ్‌స్క్రిప్షన్ మొదలైంది. తమ కంపెనీ పోర్ట్‌ఫోలియోలో ఉన్న గ్యాప్స్ పూరించేందుకు కొత్త స్కీమ్స్ లాంచ్ చేస్తున్నట్లు మ్యూచువల్ ఫండ్ కంపెనీలు ప్రకటించాయి. న్యూ ఫండ్ ఆఫర్ ద్వారా మార్కెట్లకు కొత్త తరం ఫండ్స్ తీసుకొస్తున్నట్లు పేర్కొన్నాయి. మరి ఏ స్కీమ్ ఎప్పుడు వస్తుంది? క్యాసిఫ్ హైబ్రిడ్ లాంగ్ షార్ట్ ఫండ్ సబ్‌స్క్రిప్షన్ ఇప్పటికే మొదలైంది. అక్టోబర్ 9వ తేదీ వరకు అందుబాటులో ఉంటుంది. ఇక అల్టివా హైబ్రిడ్ లాంగ్ షార్ట్ ఫండ్, మ్యాగ్నమ్ హైబ్రిడ్ లాంగ్ షార్ట్ ఫండ్ సబ్‌స్క్రిప్షన్ అక్టోబర్ 15వ తేదీ వరకు అందుబాటులో ఉంటుంది. కోటక్ నిఫ్టీ 200 మూమెంటమ్ 30 ఈటీఎఫ్, డీఎస్‌పీ నిఫ్టీ 500 ఫ్లెక్సీ క్యాప్ క్వాలిటీ 30 ఈటీఎఫ్ స్కీమ్స్ సబ్‌స్క్రిప్షన్ అక్టోబర్ 6వ తేదీతో ముగుస్తోంది. జిరోధా నిఫ్టీ 50 ఈటీఎఫ్ సబ్‌స్క్రిప్షన్ 10వ తేదీతో ముగుస్తుంది. వాటితో పాటుగా జియో బ్లాక్ రాక్ ఫ్లెక్సీ క్యాప్ ఫండ్, ద వెల్త్ కంపెనీ ఫ్లెక్సీ క్యాప్ పండ్ సబ్‌స్క్రిప్షన్స్ వరుసగా అక్టోబర్ 7వ తేదీ, అక్టోబర్ 8వ తేదీల్లో ముగుస్తున్నాయి. సెక్టోరల్ ఫండ్ కేటగిరీలో మోతీలాల్ ఓస్వాల్ కన్సంప్షన్ ఫండ్, ఇన్వెస్కో ఇండియా కన్సంప్షన్ ఫండ్ సబ్‌స్క్రిప్షన్ అక్టోబర్ 15, 17వ తేదీల్లో ముగుస్తున్నాయి. ద వెల్త్ కంపెనీ ఎథికల్ ఫండ్, ఐసీఐసీఐ ప్రూ కాంగ్లమరేట్ ఫండ్ సబ్‌స్క్రిప్షన్ అక్టోబర్ 9, 17 తేదీల్లో ముగుస్తున్నాయి. ద వెల్త్ కంపెనీ ఆర్బిట్రేజ్ ఫండ్, ద వెల్త్ కంపెనీ లిక్విడ్ ఫండ్ సబ్‌స్క్రిప్షన్ అక్టోబర్ 8వ తేదీన ముగుస్తుంది. జిరోధా నిఫ్టీ 50 ఇండెక్స్ పండ్ సబ్‌స్క్రిప్షన్ అక్టోబర్ 10వ తేదీతో ముగుస్తుంది. ఈ ఫండ్ హౌస్ అందిస్తోన్న ఏకైక డైరెక్ట్ ప్లాన్ ఇదే. మ్యూచువల్ ఫండ్స్‌లోనూ హైరిస్క్ ఉంటుంది. ఈ కథనం కేవలం సమాచారం అందించేందుకే. కానీ, ఎలాంటి పెట్టుబడులను ప్రోత్సహించడం లేదు. అలాగే కొత్తగా మ్యూచువల్ ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చేయాలనుకునే వారు న్యూ ఫండ్ ఆఫర్‌కి దూరంగా ఉండాలని మార్కెట్ నిపుణులు సూచిస్తుంటారు. సరైన అవగాహన లేకుండా పెట్టుబడులు పెడితే నష్టపోవచ్చు. గతంలో వచ్చిన రాబడులు భవిష్యత్తులో వస్తాయని గ్యారెంటీ ఉండదు.

# అదిరిపోయే ఫీచర్లతో 2025 థార్



ప్రముఖ ఆటోమొబైల్ దిగ్గజం మహీంద్రా అండ్ మహీంద్రా సంస్థ ఎస్‌యూవీ ప్రియులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'థార్ 2025' కొత్త మోడల్‌ను శుక్రవారం మార్కెట్లోకి విడుదల చేసింది. ఆకర్షణీయమైన డిజైన్, అత్యాధునిక ఫీచర్లతో వచ్చిన ఈ కొత్త థార్ ప్రారంభ ధరను రూ.9.99 లక్షలుగా (ఎక్స్-షోరూమ్) నిర్ణయించింది. పట్టణ ప్రయాణాలను మరింత సౌకర్యవంతంగా మార్చడంతో పాటు, వారాంతపు ఆఫ్-రోడ్ అడ్వెంచర్లను ఇష్టపడే వారిని లక్ష్యంగా చేసుకుని ఈ ఎస్‌యూవీని తీర్చిదిద్దినట్లు కంపెనీ ఒక ప్రకటనలో వెల్లడించింది. ఈ కొత్త మోడల్‌లో టెక్నాలజీ, కంఫర్ట్‌కు పెద్దపీట వేశారు. ఇందులో 26.03 సెంటీమీటర్ల హెచ్‌డీ ఇన్ఫోటైన్‌మెంట్ స్క్రీన్‌ను అమర్చారు. ఇది ఆండ్రాయిడ్ ఆటో, యాపిల్ కార్‌ప్లేలకు సపోర్ట్ చేస్తుంది. స్మార్ట్‌ఫోన్ కనెక్టివిటీ కోసం టైప్-సి యూఎస్‌బీ పోర్టులను కూడా అందించారు. ప్రయాణంలో టైర్ల దిశను తెలియజేసే టైర్ డైరెక్షన్ మానిటరింగ్ సిస్టమ్, అడ్వెంచర్ ప్రియుల కోసం రేసింగ్ ట్యాబ్, ఆల్టిమీటర్, ట్రిప్ మీటర్ వంటి వివరాలను అందించే 'అడ్వెంచర్ స్టాట్స్ జెన్ ××' ఫీచర్‌ను కూడా పొందుపరిచారు. ప్రయాణికుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈసారి అనేక మార్పులు చేశారు. ముఖ్యంగా వెనుక వరుసలో కూర్చునే వారి కోసం రియర్ ఏసీ వెంట్లను ఏర్పాటు చేశారు. డ్రైవర్ సౌకర్యం కోసం స్లైడింగ్ ఆర్మ్‌రెస్ట్, ఆటోమేటిక్ వేరియంట్లలో డెడ్ పెడల్ వంటివి ఇచ్చారు. డోర్-మౌంటెడ్ పవర్ విండోస్, రియర్-వ్యూ కెమెరా డ్రైవింగ్‌ను మరింత సులభతరం చేస్తాయి. ఈ సందర్భంగా మహీంద్రా అండ్ మహీంద్రా ఆటోమోటివ్ డివిజన్ సీఈఓ నళినీకాంత్ గొల్లగుంట మాట్లాడుతూ, "థార్ కేవలం ఒక ఎస్‌యూవీ మాత్రమే కాదు, ఇది స్వేచ్ఛకు, సాహసానికి ఒక ప్రతీక. వినియోగదారుల అభిప్రాయాలకు మేము ఎల్లప్పుడూ విలువ ఇస్తాం. వారి అవసరాలకు అనుగుణంగానే ఈ కొత్త థార్‌ను రూపొందించాం" అని తెలిపారు. కొత్త డిజైన్, స్మార్ట్ టెక్నాలజీ, మెరుగైన సౌకర్యాలతో ఈ మోడల్ పట్టణ, ఆఫ్-రోడ్ సెట్టింగ్‌లలో అద్భుతమైన డ్రైవింగ్ అనుభూతిని అందిస్తుందని ఆయన వివరించారు.

### ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్‌కు కెప్టెన్‌గా గిల్, టీ20లకు సూర్య సారథ్యం..

# వన్డేల్లోకి రోహిత్, కోహ్లీ

**ముంబై :** ఆస్ట్రేలియాతో జరిగే వన్డే, టీ20 సిరీస్‌లకు చెందిన భారతీయ జట్టును ప్రకటించారు. టీమిండియా వన్డే జట్టుకు శుభమన్ గిల్ కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టనున్నాడు. ఇక టీ20 సిరీస్ మ్యాచ్‌లకు సూర్యకుమార్ యాదవ్ సారథ్య బాధ్యతలను నిర్వర్తిస్తాడు. ఆస్ట్రేలియా, ఇండియా మధ్య మూడు వన్డేలు, అయిదు టీ20 మ్యాచ్‌లు జరగనున్నాయి. అక్టోబర్-నవంబర్ నెలల్లో ఆ మ్యాచ్‌లు ఉంటాయి. సీనియర్స్ మెన్స్ సెలక్షన్ కమిటీ భారత బృందాన్ని ఎంపిక చేసింది. అయితే వన్డేల్లో సీనియర్ క్రికెటర్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీకి ఛాన్స్ దక్కింది. ఆ ఇద్దర్నీ ఆసీస్‌తో సిరీస్‌కు ఎంపిక చేశారు. ఇక వైస్ కెప్టెన్సీ బాధ్యతలను శ్రేయాస్ అయ్యర్‌కు అప్పగించారు. వన్డేలకు వికెట్ కీపర్‌గా కేఎల్ రాహుల్ ఎంపికయ్యాడు. వన్డే టీమ్‌లో నితీశ్, సుందర్, కుల్దీప్, హర్షిత్ రాణా, సిరాజ్, అర్షదీప్, ప్రసిద్ధ కృష్ణ, ధ్రువ్ జురెల్ , జైస్వాల్ కూడా ఉన్నారు. ఆసీస్‌తో జరిగే టీ20 సిరీస్‌కు సూర్యకుమార్ యాదవ్ సారథ్య బాధ్యతలు చేపట్టనున్నాడు. ఆ జట్టులో అభిషేక్ శర్మ, గిల్, తిలక్ వర్మ, నితీశ్, శివమ్ దూబే, అక్షర్ పటేల్, జితేశ్ శర్మ, వరుణ్ చక్రవర్తి, బుమ్రా, అర్షదీప్, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా, సంజూ సాంసన్, రింకూ సింగ్, సుందర్ ఉన్నారు. అయితే వన్డే జట్టుకు స్పీడ్ బౌలర్ బుమ్రాను ఎంపిక చేయలేదు. తొలుత వన్డేలు జరుగుతాయి. అక్టోబర్ 19వ తేదీన పెర్త్‌లో ఫస్ట్ వన్డే, అడిలైడ్‌లో 23న రెండో వన్డే, 25న సిడ్నీలో మూడో వన్డే ఆడనున్నారు. తొలి టీ20 అక్టోబర్ 29వ తేదీన కెనబెరాలో జరగనున్నది. మెల్‌బోర్న్‌లో రెండో టీ20 అక్టోబర్ 31వ తేదీన, మూడవ మ్యాచ్ నవంబర్ 2న హొబార్ట్‌లో, నాలుగో టీ20 గోల్డ్ కోస్టులో నవంబర్ 6న, 5వ టీ20 బ్రిస్బేన్‌లో నవంబర్ 8వ తేదీన ఆడుతారు. కెప్టెన్సీ మార్పు గురించి రోహిత్ శర్మకు తెలియజేసినట్లు చీఫ్ సెలెక్టర్ అగార్కర్ తెలిపారు.



## ఫస్ట్ టెస్టులో విండీస్ విలవిల.. ఇన్నింగ్స్ 140 రన్స్ తేడాతో ఇండియా విక్టరీ

**అహ్మదాబాద్:** వెస్టిండీస్‌తో జరిగిన ఫస్ట్ టెస్టులో ఇండియా భారీ విజయాన్ని నమోదు చేసింది. అహ్మదాబాద్ టెస్టులో ఇన్నింగ్స్ 140 రన్స్ తేడాతో గిల్ సేన గెలుపొందింది. ఇవాళ రెండో ఇన్నింగ్స్‌లో విండీస్ కుప్పకూలింది. కేవలం 146 పరుగులకే ఆలౌటైంది. మూడో రోజు ఉదయం ఆట ప్రారంభానికి ముందే ఇండియా తన ఫస్ట్ ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేయడంతో.. వెస్టిండీస్ బ్యాటింగ్ ప్రారంభించింది. ఫస్ట్ సెషన్‌లోనే భోజన విరామ సమయానికి ముందు విండీస్ అయిదు వికెట్లను కోల్పోయింది. భారత స్పిన్నర్లు విండీస్ బ్యాటర్లకు దడపుట్టింది. స్పిన్‌కు అనుకూలిస్తున్న అహ్మదాబాద్ పిచ్‌పై రెండో ఇన్నింగ్స్‌లో చెలరేగిపోయారు. విండీస్ బ్యాటర్లు చాలా ఈజీగా తమ వికెట్లను సమర్పించుకున్నారు. భారత బౌలర్లలో జడేజా 4, సిరాజ్ 3, కుల్దీప్ రెండు వికెట్లు తీసుకున్నారు. విండీస్ బ్యాటర్లలో అథనేజ్ 38, గ్రీవ్స్ 25 రన్స్ చేశారు.




# స్పోర్ట్స్

## పాపం అభిషేక్ శర్మ.. ఊహించని షాకిచ్చిన బీసీసీఐ!?



భారత వన్డే జట్టులోకి ఎంట్రీ ఇవ్వాలనుకున్న యువ సంచలనం అభిషేక్ శర్మకు నిరాశే ఎదురైంది. ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్‌కు ఎంపిక చేసిన భారత జట్టులో అభిషేక్‌కు చోటు దక్కలేదు. రెగ్యూలర్ ఓపెనర్లగా శుబ్‌మన్ గిల్, రోహిత్ శర్మ ఉండగా.. బ్యాకప్ ఓపెనర్‌గా యశస్వి జైశ్వాల్‌ను సెలక్టర్లు ఎంపిక చేశారు. జైశ్వాల్ చివరగా ఈ ఏడాది ఫిబ్రవరిలో భారత తరపున వన్డేల్లో ఆడాడు. ఆ తర్వాత ఛాంపియన్స్ ట్రోఫీ-2025కి అతడిని పక్కన పెట్టారు. మళ్లీ ఇప్పుడు ఆసీస్‌తో సిరీస్‌కు ఈ ముంబై ఆటగాడికి సెలక్టర్లు తిరిగి పిలుపునిచ్చారు.

అభిషేక్ వెయిట్ చేయాల్సిందే..

అయితే అభిషేక్ శర్మ ప్రస్తుతం వైట్ బాల్ క్రికెట్‌లో దుమ్ములేపుతున్నాడు. ఇటీవల ముగిసిన ఆసియాకప్‌లో అభిషేక్ ప్లేయర్ ఆఫ్‌ది టోర్నమెంట్‌గా నిలిచాడు. ఈ టోర్నీలో పంజాబ్ ఆటగాడు 200 స్ట్రైక్ రేట్‌తో 314 పరుగులు చేసి అందరి దృష్టిని ఆకర్షించాడు. టీ20ల్లో ప్రపంచ నంబర్ వన్ బ్యాటర్‌గా అభిషేక్ కొనసాగుతున్నాడు. దీంతో ఆసీస్‌తో వన్డే సిరీస్‌కు అభిషేక్‌ను సెలక్టర్లు ఎంపిక చేస్తారని అంతా భావించారు. కానీ అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ అతడిని పరిగణలోకి తీసుకోలేదు. రోహిత్ శర్మ, గిల్, జైశ్వాల్ రూపంలో ఓపెనర్లు అందుబాటులో ఉండడంతో అభిషేక్ వైపు సెలక్టర్లు మొగ్గు చూపున్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా 50 ఓవర్ల ఫార్మాట్‌లో శర్మ తన స్కిల్స్‌ను మరింత మెరుగుపరుచుకోవాలని సెలక్టర్లు సూచించినట్లు సమాచారం. అభిషేక్ శక్రవారం ఆసీస్-ఎతో జరిగిన అనాధికారిక వన్డేలో గోల్డెన్ డక్‌గా వెనుదిరిగాడు. ఇది కూడా అతడి ఎంపికపై ప్రభావం చూపించింది. అభిషేక్ శర్మ తన కెరీర్‌లో ఇప్పటివరకు 61 లిస్ట్-ఎ మ్యాచ్‌లు ఆడి 35.33 సగటుతో 2,014 పరుగులు చేశాడు. అతడి అత్యధిక వ్యక్తిగత స్కోర్ 170గా ఉంది. అదేవిధంగా బౌలింగ్‌లో కూడా 38 వికెట్లు పడగొట్టాడు. అయితే అభిషేక్ ఇదే ఫామ్‌ను కొనసాగిస్తే అత్యంత త్వరలోనే వన్డే జట్టులోకి కూడా వచ్చే అవకాశముంది. కాగా భారత వన్డే కెప్టెన్‌గా రోహిత్ శర్మను బీసీసీఐ తప్పించింది. అతడి స్థానంలో శుబ్‌మన్ గిల్‌కు వన్డే జట్టు పగ్గాలను అప్పగించారు.

## ఓటీటీలోకి రాబోతున్న 'మిరాయ్'



టాలీవుడ్ యంగ్ హీరో తేజ సజ్జా నటించిన 'మిరాయ్' బాక్సాఫీసు వద్ద సంచనాలు సృష్టిస్తోంది. సెప్టెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు వచ్చి రికార్డులు క్రియేట్ చేస్తూ దూసుకుపోతుంది. అన్ని ప్రాంతాల్లో భారీ కలెక్షన్లు రాబడుతూ సినీ సెలబ్రిటీల ప్రశంసలు పొందుతోంది. ఇప్పటివరకు ఈ సినిమా ఏకంగా రూ. 150 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. కేవలం రూ. 60 కోట్ల బడ్జెట్‌తో విజువల్ వండర్‌గా వచ్చి ప్రేక్షకుల మనసులు గెలుచుకుంటోంది. దీంతో సినీ ప్రియులంతా ఈ చిత్రం ఎప్పుడెప్పుడు ఓటీటీలోకి వస్తుందా అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈక్రమంలో.. తాజాగా, 'మిరాయ్' డిజిటల్ స్ట్రీమింగ్‌కు సిద్ధమైనట్లు అధికారిక ప్రకటన విడుదలైంది. కేవలం నెలరోజులకే ఈ సినిమా ఓటీటీలోకి రాబోతుండటం విశేషం. ఈ చిత్రం హక్కులను ప్రముఖ సంస్థ జియో హాట్‌స్టార్ సొంతం చేసుకోగా.. అక్టోబర్ 10 నుంచి తెలుగు, తమిళ, మలయాళ కన్నడ భాషల్లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ప్రకటించారు. "తొమ్మిది గ్రంథాలు. అనంతమైన శక్తి. బ్రహ్మాండాన్ని రక్షించడానికి ఒక సూపర్ యోధుడు. భారతదేశం సొంత సూపర్ హీరో మిరాయ్, అక్టోబర్ 10 నుండి మీ ఇంటి రాబోతున్నారు" అనే క్యాప్షన్ జత చేశారు. దీంతో ఈ విషయం తెలుసుకున్న ప్రేక్షకులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. కాగా.. తేజ సజ్జా, కార్తీక్ ఘట్టమనేని కాంబోలో వచ్చిన ఈ సినిమాను పీపుల్ మీడియా బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మించారు. ఇక ఇందులో రితికా నాయక్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఇందులో మంచు మనోజ్ విలన్‌గా నటించగా.. జగపతిబాబు, శ్రియా శరణ్, జయరామ్ కీలక పాత్రలో కనిపించి నటనతో మెప్పించారు.

## ప్రభాస్‌లా నేను కూడా.. అందుకే అలా పిలుస్తారు



'కేజీఎఫ్' సినిమాతో హీరోయిన్‌గా పాన్ ఇండియా లెవల్లో గుర్తింపు తెచ్చుకున్న శ్రీనిధి శెట్టి.. తర్వాత అడపాదడపా దక్షిణాదిలో మూవీస్ చేస్తోంది. ఈ ఏడాది నాని 'హిట్ 3'తో వచ్చింది. సక్సెస్ అందుకుంది. ఇప్పుడు 'తెలుసు కదా' అనే తెలుగు చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమైంది. అక్టోబరు 17న థియేటర్లలో రానున్న ఈ మూవీ ప్రమోషన్లలో మాట్లాడుతూ తనని ఫ్రెండ్స్ అందరూ లేడీ ప్రభాస్ అని పిలుస్తారని చెప్పింది. అందుకు గల కారణాన్ని కూడా బయటపెట్టింది. 'నేను ప్రభాస్‌లా సోషల్ మీడియాలో ఎక్కువ ఉపయోగించను. అందుకే నా స్నేహితులందరూ నన్ను లేడీ ప్రభాస్ అని పిలుస్తుంటారు' అని శ్రీనిధి శెట్టి చెప్పుకొచ్చింది. అయితే ఈ విషయమై ప్రభాస్ అభిమానులు భిన్నంగా స్పందిస్తుంటారు. తమ ఫేవరెట్ హీరోకి లేడీ వెర్షన్ అంటే అనుష్కనే అవుతుందని మాట్లాడుకుంటున్నారు. అయితే శ్రీనిధి శెట్టి కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. శ్రీనిధి కెరీర్ విషయానికొస్తే.. 2018 నుంచి ఇప్పటివరకు ఐదు సినిమాలు మాత్రమే చేసింది. కేజీఎఫ్ రెండు పార్ట్స్ హిట్ అయ్యాయి. తమిళంలో విక్రమ్ సరసన 'కోబ్రా' చేసింది. ఇది ఫ్లాప్ అయింది. తెలుగులో నానితో చేసిన 'హిట్ 3' ఆకట్టుకుంది. ఇప్పుడు సిద్ధు జొన్నలగడ్డ 'తెలుసు కదా'లో ఓ హీరోయిన్‌గా చేసింది. ఈ మూవీ హిట్ అయితే ఈమెకు మరిన్ని అవకాశాలు వచ్చే ఛాన్సుంది. త్రివిక్రమ్-వెంకటేశ్ సినిమా కోసం ఈమెను హీరోయిన్‌గా తీసుకున్నారనే రూమర్ వినిపించింది. దీని గురించే 'తెలుసు కదా' ప్రమోషన్లలో అడగ్గా.. ఈ ప్రాజెక్ట్ విషయంలో తనని ఎవరు సంప్రదించలేదని క్లారిటీ ఇచ్చింది.

## మళ్లీ 'సీరియస్' గా శ్రీ విష్ణు



యువ కథానాయకుడు శ్రీ విష్ణు కెరీర్ ఆరంభంలో ఎక్కువగా సీరియస్ సినిమాలే చేసేవాడు. కొంచెం ముభావంగా, సీరియస్‌గా కనిపించే అతడికి ఆ తరహా పాత్రలే సూటవుతాయి అనిపించేది. అప్పట్లో ఒకడుండేవాడు, నీదీ నాది ఒకే కథ లాంటి చిత్రాల్లో సీరియస్ పాత్రలు చేసి మెప్పించాడు శ్రీ విష్ణు. ఐతే తర్వాత తన ఇమేజ్ మారిపోయింది. బ్రోచేవారెవరురా, సామజవరగమన, శ్వాగ్, సింగిల్ లాంటి కామెడీ చిత్రాలతో అతను ప్రేక్షకులను ఇంప్రెస్ చేశాడు. వీటి కంటే ముందు అతను చేసిన సీరియస్ సినిమాలన్నీ తేడా కొట్టాయి. అర్జున ఫల్గుణ, అల్లూరి లంటి సినిమాల తర్వాత ఇక సీరియస్ సినిమాలు చేస్తే వర్కవుట్ కావేమో అన్నట్లుగా వరుసగా ఎంటర్టైనర్లే చేశాడు శ్రీ విష్ణు. ఐతే ఇప్పుడు ఈ యంగ్ హీరో మళ్లీ 'సీరియస్' బాట పడుతున్నాడు. 'కామ్రేడ్ కళ్యాణ్' పేరుతో శ్రీ విష్ణు కొత్త సినిమాను అనౌన్స్ చేశాడు. జానకిరామ్ అనే కొత్త దర్శకుడు ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నాడు. నిర్మాణ సంస్థ కూడా కొత్తదే. కోన వెంకట్ సమర్పణలో వెంకటకృష్ణ, సీత అనే డెబ్యూ ప్రొడ్యూసర్లు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇందులో శ్రీ విష్ణు నక్సలైట్ పాత్ర చేస్తున్నాడు. 1992లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని మాడుగుల అనే ప్రాంతంలో జరిగే కథ ఇది. ఇందులో శ్రీ విష్ణు ద్విపాత్రాభినయం కూడా చేస్తున్నాడట. ఐతే నక్సలైట్ కథలకు ఈ మధ్య గిరాకి బాగా తగ్గిపోయింది. వాటిని ఎంత బాగా తీసినా.. ఇప్పటి ప్రేక్షకులకు పెద్దగా ఎక్కట్లేదు. 'విరాటపర్వం' లాంటి మంచి సినిమాకు ఎలాంటి ఫలితం దక్కిందో తెలిసిందే.

## ధనుష్ అదిరిపోయే ప్లాన్.. అప్పుడే మరో సినిమా రిలీజ్..!



యాక్టర్ కమ్ డైరెక్టర్‌గా ఇండస్ట్రీలో ఫుల్ బిజీగా ఉన్న సెలబ్రిటీల్లో ఒకరు ధనుష్. ఇటీవలే ఇడ్లీ కడై సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు. ఫ్యామిలీ డ్రామా నేపథ్యంలో తెరకెక్కిన ఈ మూవీ తమిళనాడులో మంచి టాక్‌తో స్క్రీనింగ్ అవుతోంది. కాగా ధనుష్ నటిస్తోన్న హిందీ ప్రాజెక్ట్ తేరే ఇష్క్ మే నవంబర్‌లో విడుదల కానుంది. ఆనంద్ ఎల్ రాయ్, ధనుష్ కాంబోలో మూడోసారి వస్తోన్న ఈ చిత్రంలో కృతిసనన్ హీరోయిన్‌గా నటిస్తోంది. కాగా ఈ సినిమా విడుదల కాకముందే మరో చిత్రానికి సంబంధించిన ఆసక్తికర వార్త నెట్టింట వైరల్ అవుతోంది. %ూశీతీ ్ష్ట్రశీఓష్ట్రఱశ్రీ% ఫేం విఘ్నేష్ రాజా దర్శకత్వం వహిస్తున్న చిత్రం ధనుష్ 54. వేల్స్ ఫిల్మ్ ఇంటర్‌నేషనల్ బ్యానర్‌పై ఇషారి గణేష్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి వీ ప్రకాశ్ సంగీతం అందిస్తున్నాడు. ఈ సినిమా షూటింగ్ కూడా ఇప్పటికే పూర్తి చేశాడట ధనుష్. అంతేకాదు ఈ మూవీని 2026 ఫిబ్రవరిలో అభిమానుల ముందుకు తీసుకొచ్చేలా ప్లాన్ చేస్తున్నాడన్న వార్త ఇప్పుడు ఇండస్ట్రీ సర్కిల్‌లో హల్ చల్ చేస్తోంది. ఇదే నిజమైతే ధనుష్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో అభిమానులకు ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ అందించనుండటం పక్కా అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. సినిమాలు చేసే విషయంలో ధనుష్ స్పీడును చూసిన అభిమానులు షాకవుతున్నారు.



## జాన్వీ కపూర్ ఇక జాగ్రత్త పడాల్సిందే

ఒకపక్క టాలీవుడ్ లో జూనియర్ ఎన్టీఆర్, రామ్ చరణ్ లాంటి అగ్ర హీరోల సరసన ఆఫర్లు పడుతున్న బాలీవుడ్ హీరోయిన్ జాన్వీ కపూర్ అటు హిందీలో టయర్ 2 స్టార్లతో జట్టు కడుతూ వరస ఫ్లాపులు మూటగట్టుకుంటోంది. పెర్ఫార్మన్స్ పరంగా తన వంతు లోపం ఏమీ లేకపోయినా సబ్జెక్టు సెలక్షన్ లో చేస్తున్న తప్పుల వల్ల గుర్తుండిపోయే సినిమాలు రావడం లేదు. ఆ మధ్య పరం సుందరి ఏం చేసిందో చూశాం. తాజాగా సన్నీ సంస్కారికి తులసి కుమారితో నిన్న థియేటర్లలో అడుగు పెట్టింది. రెండు పాటలు, కాసింత కామెడీ తప్ప మిగిలినదంతా రొట్ట రొటీన్ వ్యవహారమంటూ క్రిటిక్స్ ఈ మూవీ గురించి గట్టిగా తలంటేశారు. వరుణ్ ధావన్ హీరోగా నటించిన సన్నీ సంస్కారికి తులసి కుమారిలో ఎంటర్ టైన్మెంట్ ని ప్రధానంగా టార్గెట్ చేసుకున్నారు కానీ అది ఎంత రెగ్యులర్ గా వెళ్తోందో దర్శకుడు శశాంక్ కేతన్ గుర్తించకలేకపోయాడు. కథగా చూసుకుంటే సన్నీ (వరుణ్ ధావన్) అనే కుర్రాడికి ప్రాణంగా ప్రేమించిన గర్ల్ ఫ్రెండ్ (సన్యా మల్హోత్రా) హ్యాండ్ ఇచ్చి బాగా డబ్బున్న వాడిని పెళ్లి చేసుకోవడానికి నిర్ణయించుకుంటుంది. దీంతో ఒళ్ళు మండిన సన్నీ ఆ పెళ్లి కొడుకు ఇష్టపడిన తులసి (జాన్వీ కపూర్) అనే అమ్మాయితో చేతులు కలుపుతాడు. కొత్త జంటకు బుద్ధి చెప్పాలని డిసైడై ఒక ప్లాన్ వేసుకుంటారు. దాన్ని తెరమీదే చూసి తరించాలి. అవుట్ డేటెడ్ ట్రీట్ మెంట్ తో సన్నీ సంస్కారికి తులసి కుమారి అధిక శాతం విసుగు తెప్పిస్తుంది. ప్రతి సన్నివేశం ఈజీగా ముందే ఊహించేలా స్క్రీన్ ప్లే సాగడం ప్రధానమైన మైనస్. జాన్వీ, సాన్య పోటీపడి నటించినప్పటికీ పాత చింతకాయ పచ్చడి స్టోరీలో అవి కొట్టుకుపోయాయి.